

సినిమా చూపించావ్.. మూల్యం తప్పదు: పెమ్మసానికి అంబటి వార్నింగ్

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



మేడారం జాతరను యునెస్కో పరిధిలోకి తేవాలి

ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 01 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 ఆదివారం 22-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## కాంగ్రెస్ కార్యకర్తల నిరసన

# దిగ్భ్రాంతి కలిగించింది

### ఈ కేసులో తమకు న్యాయం జరుగుతుంది

చాలా పెద్ద తప్పు చేశావ్ జగన్: లోకేష్

ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం

దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేలా వ్యవహరించారని తీవ్ర విమర్శ

ప్రతిష్టాత్మక వేదికలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్న లోకేశ్

ఆవిష్కరణలపై దృష్టిపెట్టి దేశాన్ని నిర్మించుకోవాలని పిలుపు





ఢిల్లీలో నిన్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026"లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు మిగతా 2లో

## రాజకీయాల్లో బూతులు మాట్లాడేవారిని ప్రోత్సహించకూడదు



ఏఐ అంటేనే భయమేస్తోంది

ఏఐని అదుపుచేసి ముందుకు వెళ్లాలి.. మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమో: వెంకయ్యనాయుడు ఆందోళన

విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండకుండా ఏఐని కట్టడి చేయాలన్న మాజీ ఉప రాష్ట్రపతి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా మిగతా 2లో

## స్వామి వారి పటాలను

# అలా చూసి నిశ్చేష్టులమయ్యాం

### వైసీపీకి ఏ రకమైన నమ్మకాలు లేవు.

అత్యున్నత చట్టసభ అయిన శాసన మండలిలో వైసీపీ నేతలు వేంకటేశ్వర స్వామి చిత్రపటానికి చేసిన అపచారాన్ని ప్రజలందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

తూర్పుగోదావరి జిల్లా ప్రజాప్రతినిధులు, కూటమి నేతలతో కలిసి ఆయన మాట్లాడారు.

'పవిత్రమైన దేవుడి పటాలను గాలిలో ఊపుతూ, ఆ తర్వాత వాటిని నిర్లక్ష్యంగా కిందకు విసిరివేయడం చూసి మేము నిశ్చేష్టులమయ్యాం.



అత్యున్నత చట్టసభ అయిన శాసన మండలిలో వైసీపీ నేతలు వేంకటేశ్వర స్వామి చిత్రపటానికి చేసిన అపచారాన్ని ప్రజలందరికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేశామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. మిగతా 2లో

## 'చంద్రబాబు సర్కార్ ఎందుకు తోకముడిచింది?'





- వైసీపీని, జగన్ ను హిందువులకు దూరం చేసే కుట్ర జరుగుతోంది
- తిరుమల లడ్డూపై చంద్రబాబు అసత్యాలు ప్రచారం చేశారన్న మల్లాది విష్ణు
- సీబీఐ రిపోర్టు వచ్చినా జగన్ పై బురద చల్లుతున్నారని మండిపాటు
- ఏకసభ్య కమిషన్ ప్రభుత్వ కనుసన్నల్లోనే ఉంటుందని వ్యాఖ్య

తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అసత్యాలు ప్రచారం చేశారని, రాష్ట్రానికి పెద్దగా, బాధ్యతగా ఉండాల్సిన వ్యక్తి స్థానానికి ఇది తగదని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదాన్ని రాజకీయాలకు వాడుకోవడం మిగతా 2లో

## కొందరు అంతే..

# ఎప్పుడూ బూతులే

రోడ్లపై ఉన్న చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా పూర్తిగా క్లీన్ చేస్తా

చెత్త ఇవ్వండని, నిత్యావసరాలు తీసుకోండని ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

పల్నాడు జిల్లా వినుకొండ లో స్వచ్ఛ రథాలను ఆయన ప్రారంభించారు.

పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారని చెప్పారు.

ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు ఇవ్వాలన్నదే తన ఆలోచన అని పేర్కొన్నారు.

గ్రామ స్వచ్ఛ రథాలు ప్రతి ఇంటి వద్దకు వచ్చి చెత్తను సేకరిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు.

తన ఆలోచనంతా ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు ఇవ్వాలనే దానిపైనే ఉంటుందన్నారు.

పౌరుషాల గడ్డ పల్నాడు అని, ఈ ప్రాంతానికి వస్తే వైబ్రేషన్స్ వస్తాయన్నారు.

శివరాత్రి అంటే కోటప్పకొండ ప్రభలు ప్రత్యేకమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన 'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు..


### చెత్త ఇవ్వండి.. నిత్యావసరాలు తీసుకోండి

### ప్రతి మండలానికి ఒక స్వచ్ఛరథం ఉంటుంది

### ప్రజల పైన చెత్త పన్ను కూడా వేశారు

### ప్రతి ఇంటికి కుళాయి ద్వారా రక్షిత మంచినీరు

### లక్ష మందికి త్రాగునీరు అందుతుంది



పల్నాడు ప్రాంత ప్రజల చిరకాల కల అయిన వరికపుడిశెల ప్రాజెక్టును తమ ప్రభుత్వమే పూర్తి చేస్తుందని ముఖ్యమంత్రి ఈ సభలో హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్షా పాతిక వేల ఎకరాలకు సాగునీరు, లక్ష మందికి త్రాగునీరు అందుతుందని ఆయన వివరించారు.

చెత్త ఇవ్వండని, నిత్యావసరాలు తీసుకోండని ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా వినుకొండ లో స్వచ్ఛ రథాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మండలానికి మిగతా 2లో

## వైసీపీ నేతలు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాల్సిందే



- వేంకటేశ్వరస్వామి భక్తులా ? ఏసు భక్తులా ?
- ఏపీ శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు అవలంభించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని టీటీడీ సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి తెలిపారు.
- శనివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన..వైసీపీ సభ్యులపై తీవ్ర విమర్శలు చేశారు. దేవుడిని అవమానించేలా ప్రవర్తించిన వైసీపీ నేతలకు టీటీడీ నుంచి లీగల్ నోటీసులు పంపుతామని హెచ్చరించారు.

ఏపీ శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు అవలంభించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని టీటీడీ సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి తెలిపారు. శనివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన..వైసీపీ సభ్యులపై తీవ్ర విమర్శలు చేశారు. దేవుడిని అవమానించేలా ప్రవర్తించిన మిగతా 2లో

## ఎప్పటి లాగే ఇండియా టారిఫ్స్ చెల్లించాల్సిందే !

డోనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్స్ అమెరికా సుప్రీం కోర్టు కొట్టివేస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.



డోనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్స్ అమెరికా సుప్రీం కోర్టు కొట్టివేస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. సుంకాలు విధించే అధికారం అసలు అధ్యక్షుడికి ఉండబోదని, మిగతా 2లో

## వీసా సేవలను పునఃప్రారంభించిన బంగ్లాదేశ్

ఢిల్లీలో వీసా సేవలను ప్రారంభించిన బంగ్లాదేశ్

ప్రధానిగా తారిఖ్ రెహమాన్ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే కీలక నిర్ణయం

త్వరలోనే బంగ్లాదేశ్ లో వీసా సేవలను ప్రారంభించనున్న భారత్



ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం శుక్రవారం నుంచి భారతీయులకు మిగతా 2లో

## వాణిజ్య ఒప్పందంపై త్వరలో సంతకాలు: గోర్

ఒప్పందంపై 23 నుంచి చర్చలు

భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై అతి త్వరలో సంతకాలు జరుగుతాయని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు.



న్యూఢిల్లీ: భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై అతి త్వరలో సంతకాలు జరుగుతాయని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. అవి బహుశా మిగతా 2లో

## క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలి



- ఈ నెల 26 నుంచి జనసేన ఉద్యమి సభ్యత్వాలు.. నాదెండ్ల మనోహర్ కీలక సూచనలు
- పార్టీ నేతలతో నాదెండ్ల మనోహర్ టెలీకన్ఫరెన్స్
- జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలన్న నాదెండ్ల

జనసేన పార్టీ బలోపేతం దిశగా ఆ పార్టీ మరో కీలక అడుగు వేస్తోంది. జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం మిగతా 2లో

## ఏఐ సమ్మిట్‌లో యువ కాంగ్రెస్

# వ్యవహారం సిగ్గుచేటు

### టీ షర్టులు విప్పేసి నినాదాలు చేసిన వైనం

### మన స్నేహాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటా: జగన్

### మేకపాటి గౌతమ్ రెడ్డి వర్ధంతి

గౌతమ్ రెడ్డిని స్మరించుకున్న జగన్

2022 ఫిబ్రవరి 21న గుండెపోటుతో మృతి చెందిన గౌతమ్ రెడ్డి

అందరూ సిగ్గుపడేలా యూత్ కాంగ్రెస్ వ్యవహరించింది

మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వర్ధంతి నేడు. ఈ సందర్భంగా తన స్నేహితుడు గౌతమ్ రెడ్డిని వైసీపీ అధినేత జగన్ స్మరించుకున్నారు.

ఎక్స్ వేదికగా భోవోద్వేగంతో ని కూడిన పోస్టును పెట్టారు.

మన స్నేహాన్ని, జ్ఞాపకాలను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని తెలిపారు.

ఒక స్నేహితుడిగా, సోదరుడిగా ఎప్పటికీ గుర్తుండిపోతావని ట్వీట్ లో పేర్కొన్నారు.

గౌతమ్ రెడ్డితో జగన్ ఎంతో సన్నిహితంగా ఉండేవారనే విషయం తెలిసిందే.

2022 ఫిబ్రవరి 21న గౌతమ్ రెడ్డి మృతి చెందారు.

గుండెపోటుకు గురైన ఆయన హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.



ప్రపంచ దిగ్గజాలు వచ్చే సమ్మిట్ లో అలా ప్రవర్తించడం ఏంటని విమర్శలు వస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్ నిరసనకు వ్యతిరేకంగా నేడు బీజేపీ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఆందోళనలు చేపడుతోంది.

మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వర్ధంతి నేడు. ఈ సందర్భంగా తన స్నేహితుడు గౌతమ్ రెడ్డిని వైసీపీ అధినేత జగన్ స్మరించుకున్నారు. మిగతా 2లో

## శ్రీవారిని రాజకీయ ఆయుధంగా వాడుకోవడం మహాపాపం



- చిలకలూరిపేటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన సంప్రోక్షణ చర్యలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు.
- కూటమి నాయకులతో కలిసి ఆలయాన్ని శుద్ధి చేశారు ప్రత్తిపాటి.

చిలకలూరిపేటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన సంప్రోక్షణ చర్యలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మిగతా 2లో

అఖండ భూమి
ఆదివారం 22-02-2026

## జన సేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఆహ్వానం



**గోకవరం ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** రేపు జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఏర్పాటు చేసిన క్రియ శీలక సభ్యత్వం నమోదు కార్యక్రమానికి. మండల జన సేన నాయకులు కార్యకర్తలు అందరూ రేపు జరగబోయే సమావేశంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మండల జన సేన నాయకులు నవ నాసి విష్ణు పిలుపు నీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ రావాలి అని ఆయన అన్నారు. మండల పరిధిలోని ఈ నెల 26 నుంచి ప్రారంభం కావుచున్నాది ప్రతి ఒక్క జన సేన నాయకులు కార్యకర్తలు క్రియ శీలక సభ్యత్వం నమోదు కార్యక్రమశీ విజయం వంతం చేయాలి అని నవ నాసి విష్ణు పదిలం మురళి సుబ్బారావు మండల నాయకులు అన్నారు

## మరుగుదొడ్లు, ప్లాస్టిక్ నిషేధం వినియోగంపై అవగాహన పెంపొందించాలి



**జి.మాడుగుల, ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** ప్రతి కుటుంబం మరుగుదొడ్లను తప్పనిసరిగా వినియోగించాలనీ, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించే దిశగా ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఎంపీడీవో డేవిడ్ రాజు సూచించారు. జి.మాడుగులలో స్వర్ణ, స్వచంద్రలో బాగంగా శనివారం ప్లాస్టిక్ నిషేధం, స్వచ్ఛతపై విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అలాగే ప్రతి ఇంట్లో నిర్మించిన మరుగుదొడ్లను వినియోగించడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ గ్రామ ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం, మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎంఆర్‌సీ సావిత్రి, వెల్ఫేర్ అసిస్టెంట్ మనోజ్, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏకలవ్యలో విద్యార్థి మృతితో పాఠశాలలో కుటుంబ సభ్యులు ఆందోళ.

గురుకుల కో ఆర్డినేటర్ హామీతో ఆందోళన విరమణ.



**జి.మాడుగుల ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని ఏకలవ్య పాఠశాలలో విద్యార్థి కిలో ఫిలిప్స్ ఆల్బర్ట్ శుక్రవారం ప్రమాదవశాత్తు గెడ్డలో మునిగి మృతి చెందాడు. విద్యార్థి మృతితో శనివారం మృతుడి కుటుంబ సభ్యులు పాఠశాల ప్రాంగణంలో ఆందోళన చేపట్టి, ఘటనపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలిసిన వెంటనే పాడేరు ఎమ్మెల్యే ఎం. విశ్వేశ్వరరాజు పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను కలిసి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం స్పందించి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఈ సందర్భంగా గురుకులం కోఆర్డినేటర్ మూర్తి మాట్లాడుతూ, కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయడంతో పాటు ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో కుటుంబ సభ్యులు ఆందోళనను విరమించారు.

## క్రియాశీలక సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం

జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పరిణయ ఫంక్షన్ హాల్ లో మీటింగ్




**జగ్గంపేట ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ నుండి ప్రారంభం కానున్న క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రేపు ఉదయం 10 గంటలకు పరిణయ ఫంక్షన్ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నాం. ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ, లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించనున్నారు. ప్రతి గ్రామం మరియు వార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడానికి అవసరమైన సూచనలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ఈ కార్యక్రమంలో ఏ ఊరు నుండి ఎవరు క్రియాశీలక వాలంటీర్లు ఉండాలని పేర్లు పార్టీ ఆఫీస్ కి పంపించబడతాయి. కావున జనసేన కార్యకర్తలు, జనసైనికులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా పార్టీ బలోపేతానికి మరింత ఊతమివ్వాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సమావేశం అనంతరం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది

**ప్లేస్ టైం:** పరిణయ ఫంక్షన్ హాల్ ఉదయం 10 గంటలకు ఇట్లు జనసేన పార్టీ కార్యాలయం జగ్గంపేట నియోజకవర్గం

## స్మశాన వాటికలో ఉన్న భవనానికి సొంత డబ్బులతో మరమ్మత్తులు... చేసిన కూటమి నాయకులు





**గోకవరం ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** ,కొత్తపల్లి గ్రామంలో సూరంపాలెం ప్రాజెక్టుకు వెళ్లే దారిలో ఉన్న రుద్రభూమిలో అంతిమ సంస్కారాలకు వెళ్లే వ్యక్తులకు.. దహన సంస్కారాలు పూర్తి అయ్యేంతవరకు సేద తీరడానికి గతంలో నిర్మించిన భవనంలో ఆకతాయిలు,అల్లరి మూకలు ఆ భవనంలో చేరి మందు తాగి ఆ సీసాలు పగలగొట్టి తాగిన మైకంలో అక్కడ ఉన్న ఫ్లోర్ ని కూడా నాశనం చేయడం జరుగుచున్నది.ఈ విషయాన్ని గ్రామస్తులు టిడిపి సీనియర్ నాయకులు దిండి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకురాగా,ఆయన తక్షణం స్పందించి అక్కడికి వెళ్లి అక్కడ ఉన్న పరిస్థితిని గమనించి,తక్షణం తన సొంత ఖర్చులతో బాగు చేయిస్తాను అని మాట ఇవ్వడంతో పాటు తక్షణం పనులు కూడా మొదలు పెట్టించడం జరిగింది అంటూ కూటమి నాయకురాలు చల్లా రాజ్యలక్ష్మి మీడియాకు వివరించారు..ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ముదిలి రామచంద్రరావు, కొత్తపల్లి శివాలయం మాజీ చైర్మన్ బలస ప్రకాశం,టిడిపి నాయకులు దిండి సూరిబాబు, ముత్తా శ్రీనివాస్, పువ్వల వీధి దిండి వెంకటేష్, ముదిలి సతీష్, మల్లపురెడ్డి రాంబాబు, భవిరిశెట్టి వెంకన్న,జనసేన నాయకులు వడ్డే ఆనంద్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## క్యాన్సర్ తో చికిత్స పొందుతున్న గోపిక పూర్ణిమకు అండగా టైలర్స్ అసోసియేషన్.




**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో టైలర్ గా వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్న మండ్ల నారాయణ కుమార్తె గోపిక పూర్ణిమ మెదడు క్యాన్సర్ బారిన పడడంతో పాప చికిత్స ఖర్చుల నిమిత్తం యర్రగొండపాలెం టైలర్స్ అసోసియేషన్ సభ్యులు వారికి అండగా నిలిచి45,000 రూపాయల నగదును అసోసియేషన్ కార్యాలయంలో నారాయణ కు అందించి దాతృత్వం చాటుకున్నారు.అలాగే మంచి మనసుతో దాతలు కూడా ముందుకు వచ్చి పాప చికిత్స ఖర్చులకు సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర సొసైటీ పరిరక్షణ కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ వలి(మ్యాక్స్),ప్రకాశం జిల్లా అధ్యక్షులు పోకూరి సుబ్రహ్మణ్యం,టౌన్ అధ్యక్షులు గుంటూరి వెంకటాచారి,అధ్యక్షులు షేక్ మహమ్మద్ సాహెబ్,సెక్రెటరీ షేక్ ఇస్మాయిల్,వైస్ ప్రెసిడెంట్ షేక్,మస్తాన్ వలి,షేక్ ఖాసిం,మాజీ అధ్యక్షులు ఓర్సు వెంకటేశ్వర్లు,మహిళా నాయకురాలు మస్తాన్ బి,సుబ్రహ్మణ్యం,మస్తాన్ రెడ్డి,షేక్ ఇస్మాయిల్,ఆర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాషాను నిర్లక్ష్యం చేయవద్దు సాహితీవేత్త గొట్టిముక్కుల నాసరయ్య




**త్రిపురాంతకం ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని ప్రముఖ సాహితీవేత్త, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు, శ్రీరంగం శ్రీనివాసరావు, ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రధాన విభాగం యునెస్కో 1999లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రకటించింది. నాటి పాకిస్థాన్ లో బెంగాలీలు 1952లో తమ మాతృభాష బెంగాలీ పరిరక్షణ కోసం చేసిన పోరాటానికి గుర్తుగా బంగ్లాదేశ్ ప్రతిపాదన మేరకు ఈ తేదీ ఖరారైంది. యునెస్కో విద్యాబోధనలో కనీసం మూడు భాషలు,మాతృభాష, జాతీయ భాష, అంతర్జాతీయ భాషలకు చోటుండాలని 1999 నుంచి ప్రచారం చేయడం ఆరంభించింది. పిల్లలు పసిప్రాయంలో మాతృభాష తరువాత మిగిలిన రెండు భాషలు నేర్చుకుంటే వారి జీవితం సాఫీగా సాగిపోతుందని పై ప్రతిపాదన చేసింది. చిన్న పిల్లల మానసిక ఆరోగ్యానికి వారి మాతృభాషతో సంబంధం ఉందని పరిశోధకులు తేల్చారు. పుట్టిన దగ్గర్నుంచి మాతృభాష ధ్వనులు వింటుండటం వల్ల వారిపై ప్రభావం చూపుతాయి. మాతృభాషలో మాట్లాడలేని పిల్లల్లో చురుకుదనం తక్కువగా ఉంటుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. అమ్మపాలు, అమ్మభాషలకు ఏవీ సాటిరావు. ఎదుగుదలకు అభివృద్ధికి మాతృభాష ఎంతగానో తోడ్పడుతుంది. గ్లోబలైజేషన్ నేపథ్యంలో కొన్ని భాషలకే అధిక ప్రాధాన్యం లభిస్తుండటం వలన రాబోయే కాలంలో వందలాది భాషల ఉనికి అంతరించిపోయే ప్రమాదం కనబడుతోంది. గనుక మనందరం మన మాతృభాష ఉనికిని మనం కాపాడుకోవాలి. మన భాషా సంస్కృతి వారసత్వాన్ని నిలబెట్టుకునేందుకు మనలో ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి. మన మాతృభాషను మరచిపోతే మన కన్నతల్లిని మరచినట్లే. ఈరోజుల్లో ఉద్యోగ వ్యాపారాల నిమిత్తం ఇతర రాష్ట్రాలలో, విదేశాల్లో స్థిరపడిపోతున్నారు. పిల్లలు తమ మాతృభాషకు దూరమవుతున్నారు. మనమే మన పిల్లలకు చిన్నతనం నుంచే మన మాతృభాష మాధుర్యం మమకారం వారికి చెబుతుండాలి, రాయడం, చదవడం నేర్పించాలి. ఆధునిక నాగరికత మోజులో పడిపోయి మన మాతృభాషను నిర్లక్ష్యం చేయడం తగదు. యునెస్కో కూడా ఇదే సూచిస్తోంది. మన మాతృభాషను కాపాడుకోవలసిన బాధ్యత మనదేనని తెలిపారు.

## దైవాన్ని రాజకీయాంశంగా వాడుకోవడం మహాపాపం.. దుర్మార్గం : ప్రత్తిపాటి

శ్రీవారిని రాజకీయాలకు వాడుకున్నవారిని కాలం ఎలా శిక్షించిందో చరిత్రచూస్తే తెలుస్తుంది.

మండలిలో తమకున్న బలంతో వైసీపీ కల్తీ నెయ్యి అంశాన్ని పక్కదారి పట్టిస్తోంది.

పెద్దల సభలో వైసీపీ సభ్యుల మహాపచారానికి ప్రాయశ్చిత్తంగా పట్టణంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన శుద్ధి.. సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని తమ రాజకీయ ఆయుధంగా... అంశంగా వాడుకోవాలనే ఆలోచన వైసీపీకి రావడం మహాపాపం.. దుర్మార్గమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. శాసనసమండలిలో శుక్రవారం వైసీపీ సభ్యులు చేసిన మహాపచారానికి ప్రాయశ్చితంగా శనివారం పట్టణంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో చేపట్టిన శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. కూటమినాయకులతో కలిసి ఆలయాన్ని శుద్ధి చేసిన అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**టికాలం ఎలా శిక్షించిందో చరిత్రలో చూశాం..**

హిందువులు, శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీయాలన్న కుట్ర రాజకీయాల్లో భాగంగానే వైసీపీ నిన్న మండలిలో అలా వ్యవహరించిందన్న ప్రత్తిపాటి.. తిరుమల లడ్డూలో కల్తీనెయ్యి వినియోగించిన అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరగకూడదు. ఆ అంశం ప్రజల్లోకి వెళ్లకూడదన్న కుతంత్రంతోనే వైసీపీ దేవునితో రాజకీయాలు చేస్తోందన్నారు. మండలిలో తమకు బలం ఉందనే కల్తీనెయ్యి అంశాన్ని వైసీపీ పక్కదారి పట్టిస్తోందన్నారు. తమ రాజకీయ ప్రయోజనాలకోసమే సంబంధం లేని హెరిటేజ్ సంస్థను వైసీపీ తెరపైకి తెచ్చిందన్నారు. కేవలం రాజకీయంగా లబ్ధి పొందాలన్న దురాలోచనతోనే వైసీపీ శ్రీవారి ఫోటోలతో పెద్దలసభలో క్షమించరాని పాపానికి ఒడిగట్టిందన్నారు. తనతో రాజకీయాలు చేసేవారిని.. చేసినవారిని శ్రీవారు ఎలా శిక్షించారో కాలమే సమాధానం చెప్పిందని, చరిత్రలోని సంఘటనలే అందుకు నిదర్శనమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

**వైసీపీ సభ్యుల తీరును ఉపేక్షిస్తే.. దేవుడు కూడా క్షమించడు**

దేవుడిని అడ్డం పెట్టుకొని రాజకీయంగా ప్రయోజనం పొందాలనే దుర్మార్గపు ఆలోచనలకు ఇకనైనా వైసీపీ ఫుల్ స్టాప్ పెట్టాలని, హెరిటేజ్ సంస్థపై రాజకీయ విమర్శలు మానుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు, శ్రీవారి భక్తుల మనోభావాలు కాపాడాల్సిన భాధ్యత కూటమిప్రభుత్వంపై ఉందని, దానిలో భాగంగా మండలి అంశాన్ని సీరియస్ గా తీసుకుందని ప్రత్తిపాటి చెప్పారు. వైసీపీ సభ్యుల తీరును ఉపేక్షిస్తే.. దేవుడు కూడా క్షమించడన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు అమరా రమాదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, టీడీపీ నాయకులు చెవూరి కృష్ణమూర్తి, కొలిశెట్టి రంగా, కనమర్లపూడి రమేష్, అర్వపల్లి వీరాంజీ, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సమగ్ర అభ్యున్నతికి దిక్సూచిగా కూటమి ప్రభుత్వ బడ్జెట్ హర్షం వ్యక్తం చేసిన బీసీ నేతల



**చిలకలూరిపేట ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2026--27 వార్షిక బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.51,021 కోట్ల భారీ నిధులు కేటాయించడం ద్వారా కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాల పట్ల కలిగిన నిజమైన చిత్తశుద్ధిని మరోసారి నిరూపించిందని చిలకలూరిపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తన్నీరు పుల్లారావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత మూడు ఆర్థిక సంవత్సరాలుగా బీసీలకు కేటాయింపులు నిరంతరం పెరుగుతూ రావడం ప్రభుత్వ పాలనా విధానానికి, ప్రజా సంక్షేమంపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. 2024--25లో రూ.39,007 కోట్లు, 2025--26లో రూ.47,456 కోట్లు, 2026--27లో రూ.51,021 కోట్లు కేటాయించడం ద్వారా బీసీల అభివృద్ధిని మాటలకే పరిమితం చేయకుండా కార్యరూపంలోకి తీసుకువస్తున్న ప్రభుత్వం ఇదేనని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజాసేవా దృక్పథం, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బాధ్యతాయుతమైన బడ్జెట్ రూపకల్పనకు, మరియు స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు బీసీల తరుపున ధన్యవాదాలు తెలిపారు.గత ప్రభుత్వాల పాలనలో బీసీలు అనేక సంక్షేమ పథకాలు సక్రమంగా అందక నష్టపోయారని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, సామాజిక భద్రత, ఆర్థిక సహాయం వంటి రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని అన్నారు. ఈ బడ్జెట్ కేవలం సంఖ్యల సమాహారం మాత్రమే కాదని, సామాన్య ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా రూపొందించబడిన ప్రజాప్రియ బడ్జెట్ అని, అభివృద్ధి -- సంక్షేమం రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్లే విధాన పత్రంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీల హక్కులు, అవకాశాలు, రాజకీయ భాగస్వామ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వచ్చిన పార్టీ అని, ఈ బడ్జెట్ ద్వారా మరోసారి బీసీలకు నిజమైన రాజకీయ ఆశ్రయదాతగా నిలిచిందని తెలిపారు. బీసీల సాధికారతే రాష్ట్ర పురోగతికి పునాదని గుర్తించి, సింహభాగం నిధులను బీసీల సంక్షేమానికి కేటాయించడం చరిత్రలో కనీవినీ ఎరుగని పరిణామమని అభివర్ణించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి, కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర స్థాయి నాయకత్వానికి, ప్రజాప్రతినిధులకు చిలకలూరిపేట నియోజకవర్గ బీసీల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజానుకూల, అభివృద్ధి ప్రధాన బడ్జెట్లు కొనసాగించాలని ఆకాంక్షించారు. బీసీల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి అని, అదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు , వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా , పఠాన్ సమద్ ఖాన్ , మద్దుమాల రవి , మద్దిబోయిన శివ , తుపాకుల అప్పారావు , చిన్న బ్రహ్మయ్య , షేక్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతతోనే ప్రజల ఆరోగ్యం.. సంతోషం ముడిపడి ఉన్నాయి : ప్రత్తిపాటి

పరిసరాల పరిశుభ్రత..స్వచ్ఛతతోనే ప్రజారోగ్యం ముడిపడి ఉంది

ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రజలు ఎక్కడపడితే అక్కడ పడేయడం మంచిదికాదు

పారిశుధ్య కార్మికులకు విడిగా వాటిని అందించాలి

పట్టణంలో ఇప్పటికే 2 టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రజల నుంచి సేకరించడం జరిగింది

స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి




**చిలకలూరిపేట ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి వాటిల్లే ప్రమాదాన్ని ప్రజలు గుర్తించాలని, పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రభుత్వం చిలకలూరిపేటలో ఏర్పాటు చేసిన రీ సైక్లింగ్ యూనిట్ లో అందచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. పరిసరాల పరిశుభ్రత.. స్వచ్ఛతతోనే తమ ఆరోగ్యం, సంతోషం ముడిపడి ఉంటాయనే నిజాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. శనివారం ఆయన పట్టణంలోని 12 వార్డు (దాసరి కాలనీ)లో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులతో కలిసి స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులతో కలిసి పరిసరాలను శుభ్రపరిచిన ప్రత్తిపాటి అనంతరం ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్లే కలిగే దుష్పరిణామాలను ప్రజలకు వివరిస్తూ, మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

**వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారేయవద్దు...**

ఎలక్ట్రానిక్ వ్యర్థాలు.. సాధారణ వ్యర్థాల కంటే ఎక్కువ ప్రమాదకరమని, ప్రజలు ఈ వాస్తవాన్ని గుర్తించి, వాటిని చెత్తతో కలిపి ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా పారిశుధ్య సిబ్బందికి విడిగా అందించాలని ప్రత్తిపాటి సూచించారు. పట్టణవ్యాప్తంగా ఇప్పటివరకు మున్సిపల్ సిబ్బంది 2 టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రజల నుంచి సేకరించారన్నారు. వాటిని ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రీ సైక్లింగ్ ప్లాంట్ కు తరలిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు.

**ప్రజల ఆరోగ్యం...సంతోషమే కూటమిప్రభుత్వ ధ్యేయం**



తమ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు చైతన్యవంతులు కావాలని, అన్ని ప్రభుత్వమే చేస్తుందనే భావన విడనాడి, తమ చుట్టూ ఉండే వాతావరణాన్ని ఎవరికి వారు స్వచ్ఛంగా ఉంచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. పారిశుధ్య కార్మికులే అంతా చేయాలంటే , అన్ని వేళలా సాధ్యం కాదన్నారు. ప్రజలు నిత్యం ఆరోగ్యంగా, షంతోషంగా ఉండాలన్న ధ్యేయంతోనే చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. దానిలో భాగంగానే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు వినుకొండలో కార్యక్రమంలో పాల్గొన్నారని, శాసనసభ్యులందరినీ తమతమ నియోజకవర్గాల్లో స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, టీడీపీ నాయకులు తుపాకుల అప్పారావు, బేరింగ్ మౌలాలి, అమరా రమాదేవి, షేక్ మస్తాన్ వలి, ముల్లా కరీముల్లా, రాష్ట్ర డైరెక్టర్ బ్రహ్మం, టీడీపీ నాయకులు గెరా రాము, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 22-02-2026

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మే ఏకైక నాయకుడు చంద్రబాబు : ప్రత్తిపాటి

రైతు క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనే చంద్రబాబు నిర్ణయాలు తీసుకుంటారు

తాను వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు మిర్చి రైతులను ఆదుకున్నారు.

క్వింటాల్ కు రూ.1500లు అందించి అండగా నిలిచారు.

నేడు కూటమిప్రభుత్వంలోనూ మిర్చి, పొగాకు, మామిడి రైతులకు సాయం చేశారు

కుర్రా అప్పారావు నేతృత్వంలోని నూతన పాలకమండలి రైతు పక్షపాతంతో పనిచేయాలి

ప్రతి మిర్చి రైతుకు మేలు చేయడమే లక్ష్యంగా కార్యవర్గం నిర్ణయాలుండాలి

గుంటూరు మిర్చి యార్డ్ నూతన పాలకమండలితో ప్రమాణస్వీకారం చేయించిన మాజీమంత్రి

**చిలకలూరిపేట ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకున్నా రైతు క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనే తీసుకుంటారని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మే ఏకైక నాయకుడు చంద్రబాబు ఒక్కరేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరులో జరిగిన మిర్చియార్డ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ప్రత్తిపాటి, తొలుత కొత్త కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సహా, ఇతర ప్రధాన నాయకులు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు మాట్లాడిన





అనంతరం ప్రత్తిపాటి సభను ఉద్దేశించి మాట్లాడారు.

### చంద్రబాబు మిర్చి రైతులను ఆదుకున్నారు.

గతంలో తాను వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు మిర్చి రైతులను ఆదుకోవడానికి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు క్వింటాల్ మిర్చికి రూ.1500 వరకు ఆర్థిక సాయం అందించి రైతులను ఆదుకున్నారని, మరలా నేడు కూటమిప్రభుత్వంలోనూ మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారికి అండగా నిలిచారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మిర్చితో పాటు.. పొగాకు, మామిడి, కోకో, ఉల్లి రైతులను ప్రభుత్వం సకాలంలో ఆదుకుందన్నారు.

### నూతన పాలకమండలి రైతు పక్షపాతంతో పనిచేయాలి..

ఆరుగాలం కష్టించి, ఎన్నో వ్యయప్రయాసలతో మిర్చి పండించే ప్రతి రైతుకు నూతన పాలకమండలి అన్నివేళలా అండగా ఉండాలని, కొత్త ఛైర్మన్ కుర్రా అప్పారావు నేతృత్వంలో గుంటూరు మిర్చి యార్డ్ కు పూర్వ వైభవం రావాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. గతంలో మన్నవ సుబ్బారావు, వెన్నా సాంబశివారెడ్డి మాదిరే కుర్రా అప్పారావు రైతులకు మేలుచేసేలా తనదైన శైలిలో యార్డును నడిపించాలని ప్రత్తిపాటి సూచించారు. కుర్రా అప్పారావు యార్డులోని అన్ని విభాగాలను గాడిలో పెట్టి, రైతులకు నష్టం లేకుండా, వారికి మేలు చేయడంపైనే దృష్టి సారించాలని, రైతు పక్షపాతంతో నూతన



పాలకమండలి పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు, లోకేశ్ బాబు ఆశీస్సులతో కుర్రా అప్పారావుకు మిర్చి యార్డ్ ఛైర్మన్ పదవి లభించిందని, అలానే తొలిసారి చిలకలూరిపేట నియోజకవర్గానికి ఈ పదవి దక్కిందని ప్రత్తిపాటి చెప్పారు. గుంటూరు మిర్చి యార్డ్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కుర్రా అప్పారావుకి, పాలకమండలి సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు ఆయన చెప్పారు. కుర్రా అప్పారావు తండ్రి గారైన కుర్రా రత్తయ్య టీడీపీ పటిష్టతకు, విజయానికి ఎంతో కృషి చేశారని ప్రత్తిపాటి కొనియాడారు. తండ్రికి తగ్గ తనయుడిగా అప్పారావు తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా, నిర్వహించి, ప్రజలు మెచ్చేలా...కూటమిప్రభుత్వం గర్వించేలా పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ప్రత్తిపాటి అభిలషించారు.

# మాతృభాషాను నిర్లక్ష్యం చేస్తే కన్నతల్లిని నిర్లక్ష్యం చేయడమే.సాహితీవేత్త గొట్టిముక్కల నాసరయ్య



**యర్రగొండపాలెం,) ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గం త్రిపురాంతకం మండలంలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త,శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల నాసరయ్య తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు,శ్రీరంగం శ్రీనివాసరావు,ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రధాన విభాగం యునెస్కో 1999లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రకటించిందని,నాటి పాకిస్థాన్ లో బెంగాలీలు 1952లో తమ మాతృభాష బెంగాలీ పరిరక్షణ కోసం చేసిన పోరాటానికి గుర్తుగా బంగ్లాదేశ్ ప్రతిపాదన మేరకు ఈ తేదీ ఖరారైందని అన్నారు.యునెస్కో విద్యాబోధనలో కనీసం మూడు విధాల భాషలైన మాతృభాష,జాతీయ భాష, అంతర్జాతీయ భాషలకు చోటుండాలని 1999 నుంచి ప్రచారం చేయడం ఆరంభించిందని,పిల్లలు పసిప్రాయంలో మాతృభాష తరువాత మిగిలిన రెండు భాషలు నేర్చుకుంటే వారి జీవితం సాఫీగా సాగిపోతుందని పై ప్రతిపాదన చేసిందని అన్నారు.చిన్న పిల్లల మానసిక ఆరోగ్యానికి వారి మాతృభాషతో సంబంధం ఉందని పరిశోధకులు తేల్చారని, పుట్టిన దగ్గర్నుంచి మాతృభాష ధ్వనులు వింటుండటం వల్ల వారిపై ప్రభావం చూపుతాయని అన్నారు.మాతృభాషలో మాట్లాడలేని పిల్లల్లో చురుకుదనం తక్కువగా ఉంటుందని మానసిక నిపుణులు చెబుతున్నారని, అమ్మపాలు,అమ్మభాషలకు ఏవీ సాటిరావని,ఎదుగుదలకు అభివృద్ధికి మాతృభాష ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు.గ్లోబలైజేషన్ నేపథ్యంలో కొన్ని భాషలకే అధిక ప్రాధాన్యం లభిస్తుండటం వలన రాబోయే కాలంలో వందలాది భాషల ఉనికి అంతరించిపోయే ప్రమాదం కనబడుతోందని,గనుక మనందరం మన మాతృభాష ఉనికిని మనం కాపాడుకోవాలని,మన భాషా సంస్కృతి వారసత్వాన్ని నిలబెట్టుకునేందుకు మనలో ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని,మన మాతృభాషను మరచిపోతే మన కన్నతల్లిని మరచినట్లే అని తెలిపారు.ఈరోజుల్లో ఉద్యోగ వ్యాపారాల నిమిత్తం ఇతర రాష్ట్రాలలో,విదేశాల్లో స్థిరపడిపోతున్నారని,వారి పిల్లలు మాతృభాషకు దూరమవుతున్నారని,మనమే మన పిల్లలకు చిన్నతనం నుంచే మన మాతృభాష మాధుర్యం మమకారం వారికి చెబుతుండాలని,రాయడం, చదవడం నేర్పించాలని, ఆధునిక నాగరికత మోజులో పడిపోయి మన మాతృభాషను నిర్లక్ష్యం చేయడం తగదని తెలిపారు.యునెస్కో కూడా ఇదే సూచిస్తోందని,మన మాతృభాషను కాపాడుకోవలసిన బాధ్యత మనదేనని తెలిపారు.

# విద్యార్థులు చదవుతో పాటు..ఆటల్లోనూ రాణించాలి : ప్రత్తిపాటి

నారా లోకేశ్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అన్ని వసతులు, సౌకర్యాలు వేగంగా సమకూరుతున్నాయి

శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకోసం రూ.5 లక్షలతో సిద్ధం చేసిన ఆటస్థలాన్ని లాంచనంగా ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలోనే అత్యధిక విద్యార్థులున్న శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం అందుబాటులో ఉన్న స్థలాన్ని ఆటస్థలంగా మార్చామని, రూ.5 లక్షలతో స్థలాన్ని బాగు చేయించి, వాలీబాల్.. త్రోబాల్.. కోకో గ్రౌండ్ లను సిద్ధం చేయించామని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శారదా హైస్కూల్ విద్యార్థులకోసం ఏర్పాటు చేసిన ఆటస్థలాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి, విద్యార్థులతో కలిసి సరదాగా వాలీబాల్ ఆడారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.విద్యార్థులకు చదవుతో పాటు... ఆటలపై కూడా ఆసక్తి పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని ప్రత్తిపాటి చెప్పారు. విద్యాశాఖ మంత్రి



నారా లోకేశ్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అన్ని వసతులు, సౌకర్యాలు వేగంగా అందుబాటులోకి వస్తున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. భవిష్యత్ లో వారు విద్యార్థిదశలోనే అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకునేలా ఏఐ అంశాలపై శిక్షణను కూడా అందించబోతున్నారని ప్రత్తిపాటి తెలియచేశారు. విద్యార్థులు చదువులో రాణించాలంటే.. తప్పకుండా ఆటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ఉత్సాహంగా పాల్గొనాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు గెరా రాము, వడ్డీని ఏకోశివ, పిల్లి లెనిన్, గట్టుపల్లి మాణిక్యారావు, పిల్లి ధనలక్ష్మి,





ప్రధానోపాధ్యాయులు రత్నా కుమారి, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి పక్కనే ప్రాణపాశం... బావి భద్రత ఎక్కడ?

కొమిరెడ్డిపల్లి--అడవి షేక్‌పల్లి మార్గంలో ప్రమాదం ముంచుకొస్తోంది

**గండీడ్, ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** అభివృద్ధి పేరుతో రహదారి విస్తరణ పనులు ప్రారంభానికి సిద్ధమవుతున్న వేళ, కొమిరెడ్డిపల్లి--అడవి షేక్‌పల్లి మార్గంలో భయానక పరిస్థితి నెలకొంది. రహదారి పక్కనే రక్షణ గోడ లేకుండా ఉన్న పాత బావి ప్రయాణికులకు ప్రాణపాశంగా మారింది. ప్రతిరోజూ వాహనాలు సంచరిస్తున్న ఈ మార్గంలో కేవలం రాళ్ల అంచుతో ఉన్న బావి ఎప్పుడు ప్రమాదానికి దారి తీస్తుందోనన్న ఆందోళన గ్రామస్తులను వేధిస్తోంది. ఇరుకైన మట్టి రహదారిపై పెద్ద సరుకు వాహనాలు సైతం ప్రయాణిస్తున్నాయి. మలుపు వద్ద బావి రహదారికి అతి సమీపంలో ఉండడంతో వాహనాలు కాస్త తప్పిపోయినా ప్రమాదం తప్పదని స్థానికులు చెబుతున్నారు. ప్రత్యేకంగా రాత్రి వేళల్లో వెలుతురు లేకపోవడం పరిస్థితిని మరింత తీవ్రమయ్యేలా చేస్తోంది.

### రక్షణ చర్యలపై నిర్లక్ష్యం

బావి చుట్టూ ఎలాంటి కంచె, గోడ, హెచ్చరిక పలకలు లేవు.





చిన్నారులు, వృద్ధులు రహదారిపై నడుస్తూ జారిపడే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో నేల తడిసినప్పుడు ప్రమాదం మరింత పెరిగే అవకాశముందని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి విస్తరణ పనులు చేపట్టే ముందు భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించకపోవడం అధికారుల నిర్లక్ష్యంగా మారిందని వారు ఆరోపిస్తున్నారు.

### అపశృతి జరిగిన తర్వాత చర్యలేమిటి

"అభివృద్ధి పనులు స్వాగతించదగ్గవే. కానీ ప్రజల ప్రాణ భద్రతను పక్కనబెట్టి పనులు చేస్తే దాని ప్రయోజనం ఏమిటి? ముందుగా బావి చుట్టూ బలమైన రక్షణ గోడ నిర్మించి, హెచ్చరిక





పలకలు ఏర్పాటు చేయాలి. రాత్రివేళల్లో వెలుతురు కల్పించాలి. అపశృతి జరిగిన తర్వాత స్పందించడం వల్ల ప్రయోజనం ఉండదు" అని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదకర బావులు అనేకం ఉన్నప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం తరచూ ప్రమాదాలకు దారి తీస్తోందని వారు గుర్తుచేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణం రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణాలకు ముప్పుగా ఉన్న ఈ బావిని భద్రపరచాలని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. రహదారి విస్తరణకు ముందే భద్రతా చర్యలు చేపట్టకపోతే ప్రమాదం తప్పదనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

# పగిడ్యాల మండలంలో ఘనంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం..!!

ముఖ్యఅతిథిగా..గిత్త.జయసూర్య, ఎమ్మెల్యే,నందికొట్కూరు.




**నందికొట్కూరు ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ,ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది.ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడమే దీని లక్ష్యం.ఇందులో ప్రతి పౌరుడు భాగస్వామి అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే.అది మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయం అందంగా,పరిశుభ్రంగా తీర్చిదిద్దాల్సి అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు.మన మూలాలు..! మన బలాలు..!మన చరిత్ర ఏమిటి.?,వనరులను ఎలా సద్వినియోగం చేసుకోవాలనేది దీని ఉద్దేశం.కాలుష్యం లేని పర్యావరణం,ఘన వ్యర్థాల సక్రమ నిర్వహణ,స్వచ్ఛమైన నీటి వనరులు,ఇళ్లు,అపార్టుమెంట్లు,కాలనీ,గ్రామాలు అన్నీ పరిశుభ్రంగా ఉండేలా అక్కడి వారిని భాగస్వాముల్ని చేయాలి.పాఠశాలలు, కాలేజీలు,యూనివర్సిటీలు, గుడులు, గోపురాలు,చర్చిలు,మసీదులు, పరిశ్రమల్లోను దీనిని అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.గాలిలో కాలుష్యం లేకుండా చూడాల్సిన బాధ్యత కాలుష్య నియంత్రణ మండలి తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది.ఎక్కడకు వెళ్లినా ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలనేది ఆశయం ఎమ్మెల్యే అన్నారు.అనంతరం స్వచ్ఛ రథం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగినది.

# సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలి

శాసనసభ్యుడు యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపు





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** గిరిజన, బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా నిలిచిన సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు నగరంలోని అయ్యప్ప కొండ, పద్మావతి కాలనీలో ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ శాసనసభ్యుడు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో నీతి, సేవాభావం, ఐక్యత, సామరస్యం వంటి సద్గుణాలను పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతి, విద్యా ప్రాచుర్యం, సామాజిక సమానత్వం వంటి అంశాలు మహారాజ్ ఆశయాల్లో ప్రధానమైనవని తెలిపారు. ఆ ఆశయాల సాధనలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కట్టుబడి పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. యువత మహారాజ్ జీవితం నుంచి స్ఫూర్తి పొంది సమాజాభివృద్ధికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎత్తైన విద్యుద్దీపాలను శాసనసభ్యుడు ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ తొలి పౌరురాలు జి. మమత శ్రీనివాసులు, ఉప తొలి పౌరుడు మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మల్లు నర్సింహ్మారెడ్డి, పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, నగర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన కౌన్సిలర్ లకు ఘన సన్మానం









**బెల్లంపల్లి ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణశీలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రజల మద్దతుతో ఎన్నుకోబడిన మాదిగ జాతి ముద్దుబిడ్డలను ఘనంగా సన్మానించిన మాదిగ హక్కుల దండోరా బెల్లంపల్లి నియోజకవర్గ నాయకులు.ప్రజల మద్దతుతో ఎన్నుకోబడిన మాదిగ ముద్దుబిడ్డలు 5వ వార్డ్ కౌన్సిలర్ గోగర్ల స్వప్న సత్యనారాయణ,9వ వార్డ్ కాంపెల్లి రాజాం,20వ వార్డ్ తాండ్ర స్రవంతి రామకృష్ణ,24 వార్డు దామెర విజయ లలిత శ్రీనివాస్ లను శనివారం తమ తమ నివాసలల్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించిన మాదిగ హక్కుల దండోరా నాయకులు.ఈ సందర్బసంగా వారు మాట్లాడుతూ..ఎన్నికల్లో బరిలో నిలిచినా మా మాదిగ బిడ్డలను మంచి మెజారిటీతో గెలిపించుకున్న వార్డ్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే వార్డుల్లో ఉన్న సమస్యలు ముందుండి చేయాలనీ ఇంకా ఎన్నన్నో ఉన్నతపదవులు పొందాలని వారు కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో మాదిగ హక్కుల దండోరా నాయకులు తదితరులు ఉన్నారు.


# పశువుల అక్రమ రవాణా పట్టివేత



**అశ్వాపురం, ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి మణుగూరు నుండి మోరంపల్లి బంజరకు వెళ్తున్న పశువుల వ్యాన్‌ను అడ్డగించి,అక్రమంగా రవాణా చేస్తున్న పశువులను పట్టుకున్నారు.శనివారం తెల్లవారుజామున అశ్వాపురం టిడిపి సెంటర్ వద్ద మణుగూరు నుండి మోరంపల్లి బంజరకు వాహనం నందు బంధించి తరలిస్తున్న 12 పశువులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది.పశువుల ఆక్రమణ రవాణ చేసే వ్యాపారు పోలీసులకు అలాగే గోసంరక్షణ సంఘాలకు అనేక సార్లు పట్టుబడి కేసులు అనుకున్నప్పటికీ కూడా పశువుల అక్రమ రవాణా చేసే దండాదారులకు ఏమాత్రం భయం లేకుండా పోతుంది.పశువుల అక్రమ రవాణా చేసే వ్యక్తులు పశువుల వ్యాన్ తో సహా పట్టుబడ్డప్పటికీ వారిపై కేసులు నమోదు చేసిన స్టేషన్ బెయిల్ తీసుకొని యధావిధిగా పశువుల అక్రమ రవాణా వ్యాపారం కొనసాగిస్తున్నారని,ఈ అక్రమ వ్యాపారాన్ని యధావిధిగా కొనసాగించే వ్యాపారులపై బలమైన కేసులు పెట్టి జీవితంలో ఇలాంటి వ్యాపారం చేయకుండా వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయ అభిప్రాయపడుతున్నారు. పశువుల అక్రమ వ్యాపారం ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పశువులు కానుమరుగ అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నార. క్రమ రవాణాలో పట్టుబడ్డ పశువులను పాల్వంచ గోశాలకు తరలించడం జరిగిందని స్థానిక సిఐ అశోక్ రెడ్డి తెలిపారు.

# శాసనమండలిలో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలకు వైసిపి చేసిన అపచారానికి తాళ్లూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో సంప్రోక్షణా పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ

హిందూ సమాజానికి జగన్, బొత్స సత్యనారాయణ,
వైసీపీ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలి...
ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ డిమాండ్....





**కాకినాడ జిల్లా గండేపల్లి ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో జరిగిన స్వామివారి లడ్డూ కల్తీ అంశంలో పట్టుబడి, దానిని కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ నాయకులు తప్పులు మీద తప్పులు చేస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శనివారం శాసనమండలిలో వైసీపీ నాయకులు చెప్పులు బూట్లు వేసుకుని స్వామివారి చిత్రపటాలను ప్రదర్శించడం, తరువాత ఆ చిత్రపటాలను విసిరివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా శనివారం గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో ప్రాచీన ప్రసిద్ధ క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి(జీయ్యాన్న) ఆలయం వద్ద శాసనమండలి లో వైసీపీ చేసిన అపచారాన్ని క్షమించమని స్వామివారికి సంప్రోక్షణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డు కల్తీ అంశంలో జగన్, వైసీపీ నాయకులు ఒక తప్పు కప్పిపుచ్చుకోవడానికి ఇంకొక తప్పు చేస్తూ పోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఘోర అపచారం చేసి పశ్చాత్తాపం పడకుండా ఇంకా ఎదురు దాడికి దిగడం హేయమన్నారు. శుక్రవారం శాసనమండలిలో చెప్పులతో, బూట్లతో స్వామివారి చిత్రపటాలు పట్టుకుని నినాదాలు చేయడంతో పాటు, స్వామి వారి చిత్రపటాన్ని ఎక్కడపడితే అక్కడ విసిరి వేసారన్నారు. ఈ విధంగా స్వామివారి చిత్రపటాలని విసిరివేయడం క్షమించరాని నేరమన్నారు. ఈ అంశాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. హిందువుల పట్ల, హిందువుల మనోభావాల పట్ల వైసీపీకి ఎంత మాత్రం నమ్మకం, విశ్వాసం లేదన్నారు. జగన్, వైసీపీ నాయకులు హిందూ ధర్మాన్ని అవమానపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. హిందూ సమాజానికి జగన్ ఈ అంశంపై సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా కనీస ఆలోచన తెచ్చుకోవాలని, హిందూ సమాజానికి జగన్, వైసిపి నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దైవం విషయంలో అపహాస్యం చేసేలా ప్రవర్తించవద్దని, తప్పకుండా వైసీపీ పార్టీ, నాయకులు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు, పోతుల మోహనరావు, దేవస్థానం చైర్మన్ దాపర్తి సీతారామయ్య, కంటిపూడి సత్యనారాయణ, బుర్రి సత్తిబాబు, దిడ్డి చిన్న శ్రీను, బొల్లం రెడ్డి రామకృష్ణ, కురుకూరి చౌదరి, తాళ్లూరు సర్పంచ్ ఎస్ వీరబాబు, పి వెంకటేశ్వరరావు, వేములకొండ జోగారావు, య ల్లమిల్లి సీఎం, పీల మహేష్, బస్వా చినబాబు, బోండా శ్రీనుబాబు, కొంద్రు అప్పలరాజు, చిట్యాల బాబ్జి, కందుల జమ్మి, తదితరులు పాల్గొన్నారు.

# గంటా పకీర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం జే కొత్తూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. శనివారం జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ గారు శనివారం పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, బుర్రి సత్తిబాబు,దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, పి లా మహేష్, మండపాక అప్పన్న దొర, కేశి రెడ్డి శ్రీను, నకిరెడ్డి సూర్యవతి, అడపా తాతాజీ, అడపా అబ్బాయి, గల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నందికొట్కూరు పట్టణంలో ఘనంగా స్వర్ణ ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం..!!




**నందికొట్కూరు ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ మున్సిపల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు ఆదేశాల మేరకు నెలలో మూడవ శనివారంలో భాగంగా నందికొట్కూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది.మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో మున్సిపల్ అధికారులు,వార్డు కౌన్సిలర్స్,సిబ్బంది అందరూ కలిసి స్వర్ణ ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.అనంతరం అందరు కలిసి మున్సిపాల్ కార్యాలయం నుంచి స్వర్ణ ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర బ్యానర్ తో ర్యాలీ చేశారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మంచి ఉద్దేశంతో ప్రజల కోసం ఏర్పాటు చేసిందని అని అన్నారు.నందికొట్కూరు పట్టణంలోని ప్రజలు పరిసరాల,ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఎందుకంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సమాజం బాగుంటుందని,సమాజం బాగుంటే దేశం బాగుంటుంది.దేశం కూడా అభివృద్ధి చెందుతుంది.అలాగే ప్రజలకు కూడా ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు.కావున పరిసర,ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు.కావున ప్రతి ఒక్కరు పరిసరాలు,ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.అలాగే సమాజ అభివృద్ధిలో,దేశం అభివృద్ధిలో కూడా భాగస్తులుగా కావాలి అని మున్సిపల్ కమిషనర్ ప్రజలకు పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు,మున్సిపాలిటీ అధికారులు,మున్సిపాలిటీ సిబ్బంది,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# అధికార్లు హాజరు కాలేని మండల సమావేశంపై మూకుమ్మడిగా నిరసన

ఎంపీపీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందే సర్పంచ్ , ఎంపీటీసీ లు బైటాయింపు.
ఎక్కడా చూడని ఇలాంటి పరిస్థితి పట్ల సర్వత్రా చర్చనీయాంశం.




**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** సహజంగా ప్రభుత్వ పరంగా జరిగే సమావేశాల కు ప్రజలు,ప్రజాప్రతినిధులు రాక ముందే అన్నీ శాఖల అధికారులు హాజరవడం పరిపాటిగా చూస్తున్న సంగతి తెలిసిందే. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని ఇందుకు భిన్నంగా చోటు చేసుకున్న మండల సర్వ సభ్య సమావేశం వ్యతిరేకంగా జరగటం అధికార్లు పై నిరసన బాహుట ఎగరవేయటం ఇక్కడ ఉన్న మిలిగిన శాఖల అధికార్లు తో పాటు మీడియా కు, ప్రజలకు విచిత్రంగా దర్శనం ఇచ్చిన సంగతి ఇది. కొయ్యూరు మండల (సర్పంచ్ లకు ఐదేళ్ళ కాలం పూర్తి కానున్న తరుణంలో)ఆఖరి సర్వ సభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించుటకు నిర్ణయం మేరకు శనివారం ప్రకటించారు. ఈ మేరకు మండలంలో ఉన్న 33 పంచాయితీల సర్పంచ్ లతో పాటు 15 మంది ఎంపీటీసీ లు విధిగా ప్రకటించిన టైమ్ కే హాజరైయ్యారు. సమావేశం నకు ముందాల్సిన అన్నీ ప్రభుత్వ శాఖల అధికారులు సభ ప్రారంభించి రెండు గంటలైనా హాజరుకాకపోవటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీటీసీ లు, సర్పంచ్ లు గత ఐదేళ్ళగా మండలలో ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్న కనీసం తమకు పదవికాలం ముగుస్తున్న ఆఖరి మీటింగ్సైన అధికార్లు కనీస గుర్తింపుకైన రాకపోవటాన్ని నిరసిస్తూ శనివారం నాటి మండల సర్వ సభ్య సమావేశానికి అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఎంపీడీవో కార్యాలయం ఎదుటనే నిరసన తెలియజేశారు. అధికార్లు తీరును వ్యతిరేకిస్తూ మండల సమావేశానికి ముఖ్య అధికార్లుగా హాజరై సమస్యలపై సమాధనమివ్వల్సిన ఫారెస్టు, ఎక్సైజ్, హార్టికల్చర్, విద్యా, ఆర్ డబ్లూ ఎస్ ఇతర పలు శాఖలకు చెందిన అధికారుల్లేవరూ సమావేశం ప్రారంభమై రెండు గంటలైనా రాకపోవడానికి వ్యతిరేకించిన సర్పంచ్ లు, ఎంపీటీసీ లు ఎంపీపీ రమేష్ బాబు ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుటనే బైటాయించి అధికార్లు పనితీరుపై నిరసన ప్రకటించారు. దీనిపై జిల్లా కలెక్టర్ సంబధిత శాఖల అధికార్లుకు నివసిస్తూ మా పిరెడ్ అయిపోయిందని, కనీసం తదుపరి వచ్చే స్థానిక ప్రజాప్రతినిధులకు అయినా ఆ పద్ధతి మార్చుకుని సకరించాలని వారంతా ఈ నిరసన లో వ్యక్తం చేశారు.

# చురుకైన కౌన్సిలర్

-అందుకే రెండోసారి ప్రజల ఆశీర్వాదం..
-సమస్యను గ్రూపులో పెట్టగానే స్పందిస్తారు..
-అధికారులను సమన్వయం చేసుకొని పని చేయిస్తారు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, కౌన్సిలర్ గా ఉన్నప్పుడే 36వ వార్డు వాట్సాప్ గ్రూపును క్రియేట్ చేసి వార్డు ప్రజల వాట్సాప్ ఫోన్ నెంబర్లను యాడ్ చేశారు. ఎక్కడ సమస్య ఉన్న గ్రూపులో పెట్టగానే వేగంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తాడు కనుకనే 36వ వార్డుకు బిసి మహిళా రిజర్వేషన్ వచ్చిన తన తల్లి బారడ్ గంగామణిని కౌన్సిలర్ గా పోటీలో నిలబెట్టారు. తన తల్లి తక్కువ మందికి పరిచయము ఉన్న ఆయన చేసిన స్వార్థం లేని, అభివృద్ధి, అమాయకత్వాన్ని చూసి వార్డు ప్రజలు రెండవసారి ఆశీర్వదించారు. అతనే 36వ వార్డు మాజీ కౌన్సిలర్ బారడ్ (డార్లింగ్) రమేష్, కౌన్సిలర్ గా ఉన్నప్పుడు వార్డు ప్రజలకు ఎలాంటి సమస్యలున్న తెలుసుకొని దగ్గరుండి పరిష్కరించేవారు. మున్సిపల్ కార్యాలయంలో కానీ, డ్రైనేజీ, కల్వర్టులు, సిసి రోడ్ల పనులు ఉన్న అధికారులను సమన్వయం చేసుకొని పనులు చేయించేవారు. అందరి ఆదరాభిమానాలు పొందడంతో తను లేకున్నా తన తల్లిని వార్డు ప్రజలు ఆశీర్వదించడంతో వార్డు ప్రజల కోసం మరింత చురుకుగా పనిచేయాలని నిశ్చయించుకుని, చురుకైన కౌన్సిలర్ గా పేరును సంపాదించాడు.

### 390 ఓట్ల మెజారిటీతో గెలుపు

బారడ్ రమేష్ కౌన్సిలర్ గా పోటీ చేసినప్పుడు కూడా వార్డు ప్రజలు ఇంత మెజారిటీ ఇవ్వలేదు. ఆయన చేసిన అభివృద్ధిని చూసి 36వ వార్డు ప్రజలు తల్లి బారడ్ గంగామణి కి 390 ఓట్ల మెజారిటీ ఇచ్చారంటే అతను ఎంతగా అభివృద్ధి చేసి ఉండాలి. ఆ అభివృద్ధిని చూసి బారడ్ రమేష్ తల్లిని వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వదించారు. కాబట్టి పట్టు వదలని విక్రమార్కుడిలా, చురుకైన కౌన్సిలర్ గా వార్డు ప్రజల్లో దూసుకుపోతున్నారు.

# పట్టుదలే విజయానికి పునాది లక్ష్యసాధనలో విద్యార్థులు ముందడుగు వేయాలి





**మహమ్మదాబాద్, ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, వాటి సాధన కోసం నిరంతర శ్రమ చేయాలని 'మేము సైతం' సంస్థ వ్యవస్థాపకుడు పెంటన్న, వక్త సేవక్ కుమార్ సూచించారు. శనివారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్రేరణాత్మక తరగతిలో వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన అనేవి అత్యవసరమని పేర్కొన్నారు. ప్రతిరోజూ నియమితంగా చదువుకు సమయం కేటాయించి సాధన చేస్తే ఏ లక్ష్యమైనా అందుబాటులోకి వస్తుందన్నారు. పోటీ ప్రపంచంలో విజయాన్ని అందుకోవాలంటే కష్టానికి ప్రత్యామ్నాయం లేదని, కష్టపడి చదివే విద్యార్థులే రేపటి సమాజానికి మార్గదర్శకులవుతారని చెప్పారు. చిన్న విజయాలను మెట్టులుగా తీసుకుని ముందుకు సాగితే పెద్ద విజయాలు సాధ్యమవుతాయని వివరించారు. విద్యార్థి దశ జీవితానికి బలమైన పునాది వంటిదని, ఈ దశలో అలవాటు చేసుకునే మంచి లక్షణాలే భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి స్నేహితులతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించడం ద్వారా ఆశీస్సులు లభిస్తాయని, వారి మార్గదర్శకత్వం విజయానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలో అపారమైన ప్రతిభ ఉందని, స్వీయనమ్మకాన్ని పెంపొందించుకుంటే భయాలను జయించి లక్ష్యాలను చేరుకోవచ్చని ప్రోత్సహించారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసంపైనా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి రాజు నాయక్, సర్పంచ్ రాములాల్, మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు శాంతి, ప్రధానోపాధ్యాయుడు సమీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

# గాంధీభవన్ ముట్టడి యత్నం అడ్డుకట్ట

బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు రేవు శ్రీనివాసులు ముందస్తు అరెస్టు





**నవపేట్, ఫిబ్రవరి 21. అఖండ భూమి న్యూస్ :** గాంధీభవన్ ముట్టడి పిలుపు నేపథ్యంలో శనివారం నవపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముట్టడికి బయలుదేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందుగానే అడ్డుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు రేవు శ్రీనివాసులను ముందస్తు అరెస్టు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ముట్టడి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉందని భావించిన పోలీసులు తెల్లవారుజామున నుంచే అప్రమత్తమయ్యారు. ముఖ్య కూడళ్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు చేపట్టారు. నవపేట్ పోలీస్ స్టేషన్ పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ముట్టడికి వెళ్తున్న రేవు శ్రీనివాసులను పోలీసులు అడ్డుకుని, చట్టం--శాంతి భద్రతల దృష్ట్యా ముందస్తు చర్యగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అయితే, తనను అకారణంగా అరెస్టు చేశారని రేవు శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేయడం తమ హక్కు అని, ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ముట్టడిని అడ్డుకోవడం ద్వారా ప్రజల స్వరాన్ని మూయించలేరని వ్యాఖ్యానించారు. ఈ పరిణామంతో నవపేట్ పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్తత నెలకొన్నా, అనంతరం పరిస్థితి అదుపులోకి వచ్చింది. పోలీసులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదానాలకంటె-అన్నదానం గొప్పది

368 వరాలు పూర్తి చేయకున్న అమ్మఒడి అన్నదానా ప్రాజెక్ట్




**బెల్లంపల్లి ఫిబ్రవరి 21(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో శనివారం అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ ఒటెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమము విజయవంతగా నిర్వహించడం జరిగింది. బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 2020లో ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా బెల్లంపల్లి పట్టణంలో ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 368 వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం కీ :శే జునుగూరి లక్ష్మి-బానయ్య గార్ల జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు కొడుకులు -కోడళ్ళు జునుగూరి నాగులు-లత,రవికుమార్ -పుష్పలత, తిరుపతి, సుదర్శన్ మనుమలు, మనుమరాళ్ళ సహకారంతో అన్నదాన కార్యక్రమము చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి నూతన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రామేష్,వైస్ చైర్మన్ రాగం శెట్టి సతీష్,కౌన్సిలర్ లు హాజరయ్యారు. వారి చేతులమీదుగా యాచకులకు,నిరుపేదలకు,దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్,టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ..అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 368వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి దాతల కుటుంబ సభ్యులు అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,సమ్మన్న,యం డి యుసుఫ్,చెందుపట్ల లింగమూర్తి, పాల్గొన్నారు...

# పలు వివాహ కార్యక్రమంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 21.(అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన కదిరే పద్మ- రాశీరెడ్డి ల కుమారుడు వంశీధర్ రెడ్డి- నందినిల వివాహం కెవిఎస్ గార్డెన్ కామారెడ్డిలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మరియు బిక్నూర్ మండలం తిప్పాపూర్ గ్రామ రెడ్డి ఫంక్షన్ హాల్ లో మందుగుల కల్పన- శ్రీనివాస్ రెడ్డిల కుమార్తె జ్యోత్స్న- చంద్రకాంత్ రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధువులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు అనంతరెడ్డి, ఆడశీ శంకర్ రెడ్డి, నర్సారెడ్డి, సిద్ధారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, అబ్రబోయిన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లిలో సేవా స్ఫూర్తి... 160 మందికి వైద్య సేవలు

సర్పంచ్ సహా 12 మంది రక్తదానం కంటి రోగులకు ప్రత్యేక చికిత్స ఏర్పాట్లు



**మహమ్మదాబాద్ .ఫిబ్రవరి 21. అఖండ భూమి న్యూస్ :** గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమమే ధ్యేయంగా జూలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం ఉచిత ఆరోగ్య--రక్తదాన శిబిరం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ సేనా అసోసియేషన్ మరియు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. శిబిరంలో 160 మందికి పైగా గ్రామస్తులు పాల్గొని తమ ఆరోగ్య సమస్యలను వైద్యులకు వివరించారు. రక్తపోటు, మధుమేహం, కీళ్ల నొప్పులు, సాధారణ జ్వరాలు తదితర వ్యాధులపై వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న పలువురిని గుర్తించిన వైద్య బృందం, వారికి ఈనెల 25వ తేదీన చికిత్స లేదా శస్త్రచికిత్స నిర్వహించేందుకు ఎస్వీఎస్ హాస్పిటల్కు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తామని ప్రకటించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుండుమల్ల పద్మ స్వయంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఆమెతో పాటు మరో 11 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి సేవా భావాన్ని చాటారు. గ్రామ ఉపసర్పంచ్ కొమ్ము కిష్టయ్య, వార్డు సభ్యులు బెస్త శివ, కొత్త శ్రీధర్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్రామ యువకులు, మహిళలు, పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా అయ్యప్ప కొండపై ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్




**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 21. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ అయ్యప్ప కొండపై సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడ్డాయి. వేడుకలకు మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మహారాజ్‌కు ఘన నివాళులు అర్పించారు. ఉదయం నుంచే అయ్యప్ప కొండ ప్రాంతం భక్తులతో కిక్కిరిసిపోయింది. సంప్రదాయ వాద్యగోషాలతో, భజనలతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించిన అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జీవితం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. గిరిజనులు, బంజారా సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో ఐక్యత, సేవా భావం, ధర్మ పరిరక్షణ వంటి విలువలను ఆయన బోధించారని తెలిపారు. యువత మహారాజ్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేడుకల సందర్భంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి గీతాలు ఆలపించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు మహబూబ్ నగర్‌లో భక్తి, ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచాయి.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు సన్మార్గాలను ఎంచుకోవాలి



**ఆలేరు ఫిబ్రవరి 21.(అఖండభూమి న్యూస్):** విద్యార్థులు ఉన్నత మార్గాలను చేరుకునేందుకు సరైన మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమని భాస్కర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఎస్సార్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశలోనే తమ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, ముందుకు సాగుతూ ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని అన్నారు. నేడు విస్తృతంగా వస్తున్న పాశ్చాత్త సంస్కృతులకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించి, సమాజంలో పెచ్చరిల్లుతున్న విష సంస్కృతులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్టు, మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యువజన అవార్డు గ్రహీత తిరునగరి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే తమ జీవిత లక్ష్యాలను ఎంచుకొని, ఉన్నత శిఖరాలకు చేరుకున్న ఎంతోమంది జీవిత చరిత్రను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. తమ తల్లిదండ్రుల కలలను నిజం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ముందుగా వారు సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టి, దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

ఆదివారం 22-02-2026

## గురుకుల బాలికలకు నైపుణ్యాల పాఠం

# మహబూబ్‌నగర్‌లో శిక్షణా కేంద్రం సందర్శన



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21. అఖండ భూమి న్యూస్ :** చదువుతో పాటు ఒక నైపుణ్యం సాధిస్తేనే భవిష్యత్ భద్రమని అవగాహన కల్పించే విధంగా గురుకుల విద్యార్థినులకు ప్రత్యేక అనుభవం దక్కింది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు పారిశ్రామిక పర్యటనలో భాగంగా మహబూబ్‌నగర్ నగరంలోని బీకే రెడ్డి కాలనీలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. మొత్తం 75 మంది విద్యార్థినులు అధ్యాపకులతో కలిసి కేంద్రంలో కొనసాగుతున్న శిక్షణా కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ కేంద్రాన్ని మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వీయ నిధులతో ఉచితంగా నిర్వహిస్తున్నారు. సౌందర్య సాధన, వస్త్ర రూపకల్పన, మగ్గం పనులు, గణక యంత్ర శిక్షణ వంటి విభాగాల్లో అందిస్తున్న శిక్షణ విధానంపై విద్యార్థినులు సమగ్ర అవగాహన పొందారు. శిక్షకులు అందిస్తున్న ప్రాయోగిక బోధన, ఆధునిక పరికరాల వినియోగం, కోర్సుల వ్యవధి, అర్హతలు, ఉపాధి అవకాశాలపై వారు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. సౌందర్య సాధన విభాగంలో అలంకరణ పద్ధతులు, జుట్టు శైలి తీర్చిదిద్దడం, చర్మ సంరక్షణ విధానాలు ఆకట్టుకున్నాయి. వస్త్ర రూపకల్పనలో నమూనాల తయారీ, కత్తిరింపు-కుట్టు విధానాలు, మార్కెట్ అవసరాలపై అవగాహన కల్పించారు. మగ్గం పనుల్లో సంప్రదాయ కళలకు ఆధునిక రూపం ఎలా ఇవ్వాలో వివరించారు. గణక యంత్ర శిక్షణలో ప్రాథమిక పరిజ్ఞానం, లేఖన నైపుణ్యాలు, దూర సేవల వినియోగంపై విద్యార్థినులు ఆసక్తి కనబరిచారు. పూర్తిగా ప్రాయోగిక విధానంలో శిక్షణ అందించడం, ఉపాధి దిశగా మార్గనిర్దేశం చేయడం, స్వయం ఉపాధి ప్రారంభానికి సూచనలు ఇవ్వడం కేంద్ర ప్రత్యేకతగా నిలిచింది. గ్రామీణ యువతికి ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఎంతో ఉపయోగకరమని విద్యార్థినులు అభిప్రాయపడ్డారు. ఈ పర్యటన ద్వారా నైపుణ్యాధారిత విద్య ప్రాధాన్యత స్పష్టమైందని అధ్యాపకులు తెలిపారు. చదువుతో పాటు ఒక కళను అలవర్చుకుంటేనే ఆర్థిక స్వావలంబన సాధ్యమని వారు సూచించారు.

## పలు వివాహ వేడుకలను

# పాల్గొని, వధూవరులను ఆశీర్వదించిన బండ్రు





**ఆలేరు ఫిబ్రవరి 21. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని మన్నెగూడ లో గల బి ఏం ఆర్ శారద కన్వెన్షన్ సెంటర్లో శనివారం నాడు గాంధీభవన్ పి ఆర్ ఓ కప్పర హరిప్రసాదరావు అను గీతాల పుత్రిక సాయి తేజస్విని వివాహం సాయి మనోజ్ కుమార్ తో జరిగింది. వివాహ వేడుకలకు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

# 26 నుండి బడ్జెట్ సమావేశాలు.....

గవర్నర్ ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం....



**హైదరాబాద్ ఫిబ్రవరి 21. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ బడ్జెట్ సమావేశాలు 26 నుండి ప్రారంభం కానున్నాయి. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 28న శాసనసభలో బడ్జెట్ సమావేశం పెట్టనున్న ఆర్థిక, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. శాసనమండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. శాసనసభ, శాసనమండలి ఒకే ప్రాంగణంలో సమావేశాల నిర్వహణ. శాసనమండలి సమావేశాలు పాత అసెంబ్లీ హాల్ లో నిర్వహణ. ఇప్పటికే ఏర్పాటు పూర్తి చేసిన శాసనసభ సిబ్బంది. ప్రస్తుతం 10 నుంచి 15 రోజులపాటు సమావేశాలు నిర్వహించే యువజనలో రాష్ట్ర ప్రభుత్వం....

# క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేసిన ఎస్సై





**బొమ్మలరామారం ఫిబ్రవరి 21. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో గత ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నాగినేనిపల్లి లీగ్ (ఎన్ పి ఎల్) సీజన్ 7 లో భాగంగా గ్రామ సర్పంచ్ యువ క్రీడాకారుల కోసం 30 వేల రూపాయలతో క్రీడా దుస్తులను స్థానిక ఎస్సై శ్రీశైలం చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడా అభివృద్ధి కోసం సర్పంచ్ బట్కిరి జ్యోతి బీరప్ప చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పుర ప్రముఖులు, యువకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు....

# గడువులోగా పూర్తి చేయాలి...

మైనారిటీ గురుకుల భవనానికి అదనపు కలెక్టర్ హెచ్చరిక





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21. అఖండ భూమి న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనుల్లో ఎలాంటి ఆలస్యం సహించబోమని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని బోయపల్లి ప్రాంతంలో సుమారు 20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాల భవన పనులను శనివారం ఆయన స్వయంగా పరిశీలించారు. నిర్మాణ స్థలాన్ని సందర్శించిన ఆయన ప్రతి విభాగాన్ని విడివిడిగా పరిశీలిస్తూ పనుల పురోగతిపై అధికారులను ప్రశ్నించారు. విద్యా భవనం, వసతి గృహాలు, భోజనశాలతో కూడిన వంటశాల, ప్రధానోపాధ్యాయుల నివాస గృహం నిర్మాణాలు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. అయితే వసతి గృహంలో అంతర్గత సదుపాయాల అమరిక, మిగిలిన తుదిదశ పనులు ఇంకా కొనసాగుతున్నాయని వెల్లడించారు. దీనిపై స్పందించిన అదనపు కలెక్టర్, “మార్చి 15 నాటికి అన్ని పనులు పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలి. గడువు దాటితే బాధ్యులపై చర్యలు తప్పవు” అని కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులకు స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. పనుల్లో నాణ్యతకు ఎట్టి పరిస్థితుల్లోనూ భంగం కలగకూడదని, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాలని ఆదేశించారు. గురుకుల పాఠశాలలు సామాన్య కుటుంబాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించే కేంద్రాలుగా నిలుస్తున్నాయని, అందుకే నిర్మాణ పనులు నిర్దేశిత ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి కావాలని సూచించారు. విద్యార్థుల వసతి, భోజనం, భద్రత వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులను అప్రమత్తం చేశారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, ప్రతి దశలో సమీక్షిస్తామని ఆయన పేర్కొన్నారు. సంబంధిత శాఖ అధికారులు, ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

# విజే సాయి పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

సీఐటీయు డిమాండ్....





**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 21.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని దోతిగూడెం గ్రామంలోని విజే సాయి పరిశ్రమలో శుక్రవారం నాడు జరిగిన ప్రమాదంలో పవన్ అనే కార్మికుడు మరణించడం బాధాకారణమని సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. శనివారం నాడు ఆయన మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమలో ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడం వలన ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఆ చర్యలను భాగంగానే పవన్ అనే కార్మికుడు మరణించారని చెప్పారు. ఇటీవల కాలంలో చౌటుప్పల్ లోని బృందావన్ ఫార్మా పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగిన ఘటన మరువకముందే ప్రస్తుతం ఫార్మాలో ప్రమాదం జరిగి కార్మికులు చనిపోవడం బాధాకరమని అన్నారు. ప్రమాదంలో ఒక్కరే చనిపోయారని యజమాన్యం చెబుతున్నప్పటికీ ఈ సంఘటన నమ్మశక్యంగా లేదని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, ప్రమాదం జరిగే సమయంలో విధులు నిర్వహిస్తున్న వారి వివరాలను, విధులు ముగించుకొని వెళ్లిన వారి వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పవన్ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం కోటి రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని యాజమాన్యానికి సూచించారు. పవన్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి ఆందోళన చేపట్టిన ఆందోళనకారంగా దిగివచ్చిన యాజమాన్యం పవన్ కుటుంబానికి 80 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లిస్తూ, ప్రతినెల పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసేందుకు ఒప్పుకోవడంతో ఆందోళన విరమించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన అనుభవం కాకుండా రక్షణ అధికారులు తనిఖీలు నిర్వహించి, తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, సేటు మండల కన్వీనర్ మంచాల మధు, పోచంపల్లి పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి, కొన్ని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కార్మికులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# వి బి జి రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

పని ప్రదేశాలలో కార్మికులకు మౌలిక వసతులు కల్పించి,
రోజుకు 800 రూపాయల కనీస వేతనాన్ని ఇవ్వాలి....
మార్చి రెండున ఎంపీడీవో కార్యాలయాల ముందు జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి....
వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల పిలుపు....







**రామన్నపేట ఫిబ్రవరి 21. (అఖండభూమి న్యూస్):** మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 2025 విపిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి, 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా ప్రసాదించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ లు డిమాండ్ చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ఎంపీడీవో కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాలకు వెళ్లి కూలీలను కలిసిన అనంతరం మాట్లాడుతూ మార్చి 2న ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంపీడీవో కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహా ధర్నా కార్యక్రమానికి వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ పేదల బతుకు చెరువు అయిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి, వి బి జే రాంజీ చట్టాన్ని తీసుకువచ్చి, కోట్లాది గ్రామీణ కార్మికుల జీవించే హక్కు, బతికే ఆధారం, బేరం ఆడే శక్తి లేకుండా చేస్తుందని ఆరోపించారు. కొత్త చట్టంలో కార్మికులకు హక్కులు, హామీలు లేకుండా, భద్రత అసలే లేకుండా రూపొందించారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ఉపాధి హామీ స్థానంలో తీసుకువచ్చిన విబిజీ రాంజీ ద్వారా కార్పొరేట్ శక్తుల లాభాల కోసం మాత్రమే తీసుకువచ్చారని ఆరోపించారు. వెంటనే నూతనంగా తీసుకువచ్చిన విభీజీ రాంజీ చట్టాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి కార్మికుల పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు కూరెళ్ల నరసింహాచారి, హనుమంతు, బాలరాజు, నరేందర్, సోములు, లెనిన్, మల్లేష్, రాములు, సురేందర్, మహేష్, స్వామి, సంతోష్, హరీష్, బాబురావు, రజిత, రేణుక, శంకరమ్మ, భాగ్య, మమత, పార్వతమ్మ, కవిత, లక్ష్మమ్మ, పూలమ్మ, చంద్రకళ, సునీత, పూజిత, తదితరులు పాల్గొన్నారు....

# యూరియా యాప్ ను రద్దు చేసి, రైతాంగానికి సరిపడా యూరియాను అందించాలి

సిపిఎం నాయకులు ఏదునూరి డిమాండ్....



**భువనగిరి ఫిబ్రవరి 21. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకువచ్చిన యూరియా ఆన్లైన్ విధానం వలన రైతులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని సిపిఎం శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేశం అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ వెంటనే యూరియా యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు, రైతు మిత్ర సంఘాల ద్వారా రైతులకు నేరుగా యూరియాను అందించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఈ యాప్ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వరి నాట్లు వేసి రెండు నెలలు గడిచిన యూరియా అందుబాటులోకి రాకపోవడం వలన రైతులు తమ పంటల పట్ల ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. స్మార్ట్ ఫోన్ లేక, ఇంటర్నెట్ సమస్యలు, ఆధార్, ఫోన్ లింకు సమస్యలు, పాసుబుక్ వంటి వివరాలు నమోదు చేయడం వంటి అంశాలు రైతులకు మరింత భారంగా మారుతున్నాయని వివరించారు. ఏదోలా చేసి యాప్లో వివరాలు నమోదు చేశాక ఓటిపి కోసం సమయం పడుతుందని అన్నారు. ఓటిపి వచ్చాక చూస్తే యూరియా అప్పటికే అయిపోయిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంతాలలో నెట్వర్క్ సమస్యలు ఉన్న నేపథ్యంలో యాప్ ద్వారా యూరియా తీసుకోవడం కష్టంగా ఉందని అన్నారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే యాప్ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, రైతాంగానికి కావాల్సిన యూరియాను షరతులు లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు....

# ప్రధాన మంత్రి ఉపాధి పథకంపై విస్తృత అవగాహన

మహిళా సమాఖ్య భవనంలో పరిశ్రమల శాఖ కార్యక్రమం



**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 21. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా పరిశ్రమల శాఖలోని జిల్లా పారిశ్రామిక కేంద్రం ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య భవనంలో ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి అభ్యర్థులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పారిశ్రామిక కేంద్రం ప్రధాన అధికారి యదయ్య మాట్లాడుతూ, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా యువత, మహిళలు, నిరుద్యోగులు స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయవచ్చని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అర్హతలు, దరఖాస్తు విధానం, మంజూరు అయ్యే సబ్సిడీ, రుణ పరిమితులు వంటి అంశాలను సమగ్రంగా వివరించారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, బ్యాంకు రుణాలు పొందే విధానం, అవసరమైన పత్రాలు, ప్రాజెక్టు నివేదిక తయారీపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. రుణాల విషయంలో అభ్యర్థులు భయపడకుండా ముందుకు రావాలని, సరైన ప్రణాళికతో దరఖాస్తు చేస్తే ఆర్థిక సహాయం పొందడం సులభమని పేర్కొన్నారు. జన శిక్షణ సమితి డైరెక్టర్ సుబ్బారెడ్డి నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తుల విక్రయ పద్ధతులు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు తయారు చేయాల్సిన ప్రాముఖ్యతపై వివరించారు. చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలని, స్థానిక వనరులను వినియోగించి ఆర్థిక స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు నిర్వహణాధికారి రామమూర్తి, సహాయ ప్రాజెక్టు నిర్వహణాధికారి రమణ, జిల్లా పారిశ్రామిక కేంద్రం మేనేజర్ మహబూబ్ అలీ, సహాయ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొని అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 38 మంది అభ్యర్థులు పాల్గొని పథకం వివరాలను తెలుసుకున్నారు. స్వయం ఉపాధి అవకాశాలపై స్పష్టత పొందిన వారు త్వరలోనే దరఖాస్తులు సమర్పించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

# మైనారిటీ విద్యార్థుల ఆంగ్లాభ్యాస సమస్యలపై లోతైన పరిశోధన

పాలమూరు విశ్వవిద్యాలయం నుంచి అమ్తుల్ ఫాతిర్ ఫర్హీన్‌కు పిహెచ్‌డీ పట్టా



**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 21. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు విశ్వవిద్యాలయం లో అమ్తుల్ ఫాతిర్ ఫర్హీన్ పిహెచ్‌డీ పట్టాను విజయవంతంగా సాధించారు. తెలంగాణలోని మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో హైస్కూల్ స్థాయిలో ఆంగ్లేతర మాధ్యమంలో చదువుతున్న ముస్లిం మైనారిటీ విద్యార్థులు ఆంగ్లభాష నేర్చుకునే సందర్భంలో ఎదుర్కొనే సమస్యలపై ఆమె సమగ్ర అధ్యయనం నిర్వహించారు. విద్యార్థులు భాషాభ్యాసంలో ఎదుర్కొనే మానసిక, సామాజిక, బోధనా పరమైన అవరోధాలను విశ్లేషిస్తూ, సమ్మిళిత భాషా విద్య అవసరాన్ని ఆమె పరిశోధన స్పష్టం చేసింది. మైనారిటీ వర్గాల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలంటే బోధన విధానాల్లో మార్పులు అవసరమని ఈ పరిశోధన సూచిస్తోంది. ఫర్హీన్ తన ప్రాథమిక విద్యను తార్నాకలోని సెయింట్ ఆన్స్ హై స్కూల్ లో పూర్తి చేశారు. అనంతరం సరోజినీ నాయుడు వనితా మహావిద్యాలయం లో పట్టభద్రులై, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి విద్యలో మాస్టర్స్ పట్టా పొందారు. అదేవిధంగా మనస్తత్వశాస్త్రం, ఆంగ్లంలో కూడా ఎం.ఏ పట్టాలు సాధించి, రెండు విభాగాల్లో రాష్ట్ర అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం విశేషం. తన పరిశోధనకు మార్గనిర్దేశం చేసిన ప్రొఫెసర్ జి. మనోజకు, నిరంతర ప్రోత్సాహం అందించిన విభాగాధిపతి ప్రొఫెసర్ మాళవికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గురువులు, స్నేహితుల సహకారం తన విజయానికి బలమని ఆమె పేర్కొన్నారు. విద్యారంగంలో ఆమె సాధించిన ఈ విజయంపై సహచరులు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. మైనారిటీ విద్యార్థుల భాషా అభివృద్ధికి ఆమె పరిశోధన మార్గదర్శకంగా నిలుస్తుందని విద్యావర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## పలు శుభకార్యాలలో పాల్గొని,

# వధూవరులను ఆశీర్వదించిన క్యామ



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 21. (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని పలువురి వివాహాలు శనివారం నాడు వివిధ ప్రాంతాలలో జరిగాయి. ఈ వివాహ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి , కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషనరెడ్డి, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలే విజయానికి పునాది

లక్ష్యసాధనలో విద్యార్థులు ముందడుగు వేయాలి






**మహమ్మదాబాద్, ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, వాటి సాధన కోసం నిరంతర శ్రమ చేయాలని ‘మేము సైతం’ సంస్థ వ్యవస్థాపకుడు పెంటన్న, వక్త సేవక్ కుమార్ సూచించారు. శనివారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్రేరణాత్మక తరగతిలో వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన అనేవి అత్యవసరమని పేర్కొన్నారు. ప్రతిరోజూ నియమితంగా చదువుకు సమయం కేటాయించి సాధన చేస్తే ఏ లక్ష్యమైనా అందుబాటులోకి వస్తుందన్నారు. పోటీ ప్రపంచంలో విజయాన్ని అందుకోవాలంటే కష్టానికి ప్రత్యామ్నాయం లేదని, కష్టపడి చదివే విద్యార్థులే రేపటి సమాజానికి మార్గదర్శకులవుతారని చెప్పారు.

# ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతి ప్రవేశానికి ఆన్ లైన్ లో దరఖాస్తులు ఆహ్వానం

**శంఖవరం ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** బడుగు, బలహీన వర్గాలు, పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతి ప్రవేశానికై ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఎస్ వెంకటరమణ తెలిపారు. స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విధ్యా హక్కు చట్టం 12(1) సి ప్రకారం 2026 - 2027 విద్యా సంవత్సరంలో పేద పిల్లలు 1వ తరగతిలో ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశానికి ఈ ధరఖాస్తులను ఆన్ లైన్ చేసుకునేందుకు ఈ నెల 20 నుండి వచ్చే నెల మార్చి 10వ తేది వరకు అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. వీటి విధి, విధానాలను ప్రజల్లో ప్రచారం చేసేందుకు గోడ పత్రికలు, కరపత్రాలు, బ్యానర్లుతో పాటు డిజిటల్ మీడియా సహకారంతో గ్రామ, గ్రామాన్న ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. ఈ వీడియోలను గ్రామ సచివాలయాలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామ గ్రంధాలయాలు, ఔత్సాహిక వాలంటీర్ల ద్వారా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు.

**ఏపి మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు ఆన్లైన్ దరఖాస్తులు :** మండల కేంద్రం శంఖవరంలో గల ఏపి మోడల్ స్కూలులో 6వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్ష రాసేందుకు ఈ నెల 25 నుంచి ఆన్ లైన్ లో, ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఏ వీరరాజు తెలిపారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ వీరరాజు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విధ్యార్ధులు మోడల్ స్కూలులో 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకై ఈ నెల 25 నుండి మార్చి 31 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 12వ తేదిన జరుగుతుందని ప్రిన్సిపాల్ వీరరాజు తెలిపారు.

**కెజిబివిలో ఈ నెల 23 నుండి ఇంటర్ పరీక్షలు :**

మండల కేంద్రం శంఖవరంలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ (కెజిబివి)లో ఈ ఏడాది జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు నూతనంగా పరీక్షల కేంద్రాన్ని ఇంటర్మీడియట్ బోర్డ్ ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ బాలామణి కుమారి తెలిపారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ బాలామణికుమారి మాట్లాడుతూ ఈ నెల 23 నుండి జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయన్నారు. ఈ పరీక్షల కేంద్రంలో 277 మంది విద్యార్ధులు పరీక్షలు రాయనున్నారని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్ధులు ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్షల కేంద్రానికి అనుమతించబోరని తెలిపారు.



# కల్తీ లడ్డు విషయంలో దేవాలయ శాఖ ఉద్యోగులను వెంటనే విధుల నుంచి తప్పించాలి అని కోరిన అంతి రెడ్డి అరవింద్ రెడ్డి





**శ్రీశైలం ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ శాఖ రాష్ట్ర ఉన్నత ఉద్యోగస్తుల కలంకంమే దేవాలయాల ప్రసాదాలకు ముప్పు తెచ్చింది. రాష్ట్రపతి.. ద్రౌపతి మోర్ము మరియు. ఆం.ప్ర.గవర్నర్ ఆర్డర్ రద్దు చేయమని, ఫిర్యాదు చేసిన నరేంద్ర మోడీ విచార్ మంచ్ సౌత్ ఇండియా అధ్యక్షులు అంతిరెడ్డి అరవిందరెడ్డి. పాల కోపరేటివ్ డెయిరీ ల నుంచి కాకుండా నేరుగా నెయ్యి సరఫరా చేసుకోవడానికి దేవాదాయ శాఖ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులు గురించి. ప్రముఖ పుణ్యక్షేత్రాలలో తిరుపతి మరియు శ్రీశైలం క్షేత్రాలలో సనాతన హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా లడ్డు ప్రసాదాలు మరియు అనేక వివిధ దినాలను అనుసరించి సమర్పించే ప్రసాదాలను భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో స్వీకరిస్తారు. ఈమధ్య కాలంలో లడ్డు ప్రసాదాలలో కల్తీ నెయ్యి అనే విషయాలని భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన విధానాలను క్షుణ్ణంగా పరిశీలించవలసిన అవసరం చాలా ఉన్నది.పాల కోపరేటివ్ డెయిరీ ల నుంచి కాకుండా నేరుగా నెయ్యి సరఫరా చేసుకోవడానికి దేవాదాయ శాఖ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులు, ఈ విధమైనటువంటి విధానాలను మార్చి సర్కులర్ పాస్ చేసినటువంటి ఎండోమెంట్ ఆంధ్రప్రదేశ్ ఉన్నత రాష్ట్రస్థాయి ఉద్యోగులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయవలసిన అవసరం ఉందని పెద్దలను కోరుచున్నాను. దేవాలయాలకు కోట్లాది రూపాయలు వస్తుండగా, భక్తుల సొమ్ముతో దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయి. ఏ ప్రభుత్వం సొమ్ము కూడా సనాతన హిందూ దేవాలయాలకు ఖర్చు చేయడం లేదు. దేవాలయాలకు అనేకం గోవులు ఉన్నాయి, ఈ గోవుల విషయమై సమృద్ధిగా అభివృద్ధి చేసినట్లయితే, వీటి పాల నుండి వచ్చిన నేతితో దేవస్థానం ప్రసాదాలను తయారుచేసినట్లయితే, భక్తుల నమ్మకాలను నిలబెట్టిన వాళ్లు అవుతారు. కనుక ప్రభుత్వ పాల కేంద్రాల నుండి నెయ్యిని కొనుగోలు చేసే విధంగా, లేదా దేవస్థానాల గోశాలల లో పాలని ఉత్పత్తి పెంచి వాటి నుంచి వచ్చినటువంటి నేతితో మాత్రమే ప్రసాదాలు తయారు చేయాలని కోరుచున్నాము కానీ పైన జారీ చేసినటువంటి దేవాదాయ రాష్ట్ర ఉన్నత ఉద్యోగులు సర్కులర్ ని రద్దుచేసి ప్రభుత్వ పాల కేంద్రాలకు మాత్రమే ఈ అవకాశం ఇవ్వాలని కోరుచున్నాము.వీరు చేసినటువంటి సర్క్యులర్ ఏదైతే ఉందో దీని ద్వారానే అనేక పొరపాట్లు జరిగాయని ఈ విషయాన్ని సంపూర్ణంగా క్షుణ్ణంగా పరిశీలించి, తమరి ఆధ్వర్యంలో సరైన విధానాన్ని భక్తులకు తెలియపరుస్తారని కోరిన అంతి రెడ్డి అరవింద రెడ్డి .

# కాంగ్రెస్ కార్యాలయంపై బీజేపీ దాడి పిరికిపంద చర్య

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర నాయుడు

నిరుద్యోగంపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?

అభివృద్ధిపై 'శ్వేతపత్రం' విడుదల చేసే దమ్ము మోడీకి ఉందా?



**దేవనకొండ, ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై బీజేపీ శ్రేణులు జరిపిన భౌతిక దాడులను నిరసిస్తూ శనివారం దేవనకొండ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర నాయుడు మాట్లాడుతూ బీజేపీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

**ప్రజాస్వామ్య విలువలపై దాడి:** దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యపై, దేశ ప్రయోజనాలను దెబ్బతీసే వాణిజ్య ఒప్పందాలపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ కార్యకర్తలపై భౌతిక దాడులకు దిగడం బీజేపీ అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ప్రశ్నించే గొంతుకలను దాడులతో నొక్కలేరని హెచ్చరించారు.

**ప్రధాని మోడీ వైఫల్యాలు:** వాణిజ్యపరంగా దేశ సంపదను కార్పొరేట్లకు తాకట్టు పెడుతూ, యువతకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలను అవమానిస్తున్నారని ఆరోపించారు. పదేళ్ల కాలంలో దేశంలో జరిగిన అభివృద్ధి ఏమిటో చెప్పే ధైర్యం ఉంటే, వెంటనే అభివృద్ధిపై 'శ్వేతపత్రం' విడుదల చేయాలని మహేంద్ర నాయుడు డిమాండ్ చేశారు.

**బుద్ధి చెబుతాం:** ఇలాంటి దాడులతో కాంగ్రెస్ శ్రేణులను భయపెట్టలేరని, ప్రజలే త్వరలో బీజేపీకి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. నిరంతరం ప్రజా పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు.

**పాల్గొన్న నాయకులు:** ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు శ్రీనివాసులు, కాసిం, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పాండు, శంకరయ్య, పరమేశ్ ,రమేష్, నవాజ్, అంజి, ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన మార్పు కోసం కొడమంచిలి హరీష్ సంకల్ప పాదయాత్ర కు సంఘీభావం తెలిపిన డాక్టర్ చల్లా





**ఆలమూరు, ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో ప్రజల సంక్షేమం పునరుద్ధరించాలంటే వై ఎస్. జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని వైసీపీ నేతలు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా రావులపాలెం నుంచి గుణదల వరకు నిర్వహిస్తున్న 'సంకల్ప పాదయాత్ర'కు విశేష స్పందన లభిస్తుంది.ఈ సంకల్ప పాదయాత్రను రాష్ట్ర మేధావుల ఫోరమ్ వర్గ కార్యదర్శి కొడమంచిలి హరీష్ నిర్వహిస్తున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, సంక్షేమ పాలన పునరుద్ధరణ కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శుక్రవారం ప్రారంభమైన ఈ పాదయాత్రలో శనివారం తాడేపల్లి గూడెం వద్ద హరీష్ ని కలసి పూలదండ వేసి సంఘీభావం తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.కొంత దూరం పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతు ప్రస్తుత ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి, అభివృద్ధి నెలకొనాలంటే జగన్ మళ్లీ సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు.2029 ఎన్నికల్లో వైసీపీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జై జగన్, జై చిర్ల అంటూ నినాదాలతో ఉత్సాహం నింపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వాసంశెట్టి సాయిబాబా,ఆలమూరు పంచాయితీ బోర్డు మెంబర్లు ఎలుగుబంటి బూరయ్య,ఎరుకొండ గణేష్,లంకె వెంకటరెడ్డి,శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మెన్ శ్రీపతి వీర్రాజు,ప్రముఖ వ్యాపారవేత్త వెత్సా శ్రీనివాసు, నార్గని వీరబాబు, నార్గని సెంథిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.పాదయాత్రకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి హరీష్ కృతజ్ఞతలు తెలియజేసారు.




# బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి గా డాక్టర్ గ్లోరి యానెట్ ప్రమాణ స్వీకారం

డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి గా డాక్టర్ గ్లోరి యానెట్ ప్రమాణ స్వీకారం పురస్కరించుకొని ప్రేమపూర్వక ఆహ్వానం నేడు అనగా ఆదివారం బాపట్లలో నేను మీ డాక్టర్ గ్లోరి యానెట్ బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి గా ప్రమాణ స్వీకారం చేయబోతున్నాను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రేమపూర్వకంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు నేడు ఉదయం 9 గంటలకు సంగుపాలెం లోని అన్న స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి ఇక్కడ నుండి కార్యకర్తలు అభిమానుల తో కలిసి ర్యాలీగా ప్రమాణస్వీకారానికి బయలుదేరు తారు పిట్టల వాని పాలెం కర్లపాలెం మండలాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సంగుపాలెం కోడూరు గ్రామస్తులు ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని ప్రేమపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను అని డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధికారప్రతినిధి తెలియజేశారు

# రైతులు సకాలంలో భూమిశిస్తూ పన్ను చెల్లించండి. తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు



**మాచవరం ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని 9 రెవిన్యూ గ్రామాల పరిధిలోని రైతులు భూమిశిస్తూ సకాలంలో చెల్లించాలని మాచవరం మండలం తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు కోరారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాల విఆర్వోలతో మరియు రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని 9 రెవిన్యూ గ్రామ పరిధిలో సుమారు కోటి రూపాయలకు పైగా భూమిశిస్తూ వసూలు కావాల్సి ఉందన్నారు సంబంధిత గ్రామాల వీఆర్వోలు వీఆర్ఏలు భూమిశిస్తూ త్వరగా వసూలు చేయాలని వారిని ఆదేశించారు అలాగే భూమిశిస్తూ సకాలంలో చెల్లించి తమ రెవిన్యూ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కీర్తి సుధా స్రవంతి ఆర్ ఐ ఆయా గ్రామాల వీఆర్వోలు విఆర్ఏలు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# అనారోగ్యంతో మృతి చెందిన క్లాస్ మెట్ కు ఆర్థిక సహాయం.



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం కొమ్మిక వద్ద డ్యూటీ లో ఉంటూ ఇటీవల మృతి చెందినట్టు తోటి మిత్రుడు హెల్త్ అసిస్టెంట్ టూబరి బాలరాజు కుటుంబానికి( తనతో పాటు కలిసి చదువుకున్న) కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు శనివారం నండింపాలెం లో బాలరాజు ఇంటికి వెళ్లి అతని భార్యాకు స్నేహితులు జుర్రా రమేష్ కుమార్, కాకర ధారమల్లేష్, శ్యామల శ్రీరామ్ సాగర్, నడిగట్ల సతీష్ శంకరరావు, బోండ్ల శ్రీధర్, సోమేల నూకరాజు లు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ధైర్యంగా ఉండాలని మేం కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. ఎమ్మెల్యే యరపతినేని





**మాచవరం ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రం చేయాల్సిన బాధ్యత అధికారులతో పాటు ప్రజలకు కూడా ఉందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పిడుగురాళ్ల పట్నంలోని చెరువు కట్ట రోడ్డులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా చీపిరి పట్టి రోడ్లను ఉడ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిడుగురాళ్ల పట్టణాన్ని సుందర పట్టణముగా చూడాల్సిన బాధ్యత ఆంధ్రపై ఉందని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కోట్లాది రూపాయలతో మున్సిపాలిటీకి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశామన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శుభ్రత వారి సత్యం పర్యావరణ స్థిరత్వమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు తాము ఉండే నివాసాలు పరిశుభ్రంగా ఉండాలని నెలలో ఏదో ఒక రోజు కేటాయించి పరిసరాల శుభ్రం చేసుకొని అనారోగ్య సమస్యల బారిన పడకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే ఎరపతినేని వార్డు ప్రజలకు వివరించారు మున్సిపల్ కమిషనర్ తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొత్త వెంకట సుబ్బారావు కూటమి నాయకులు పాల్గొన్నారు

# 'స్వర్ణాంధ్ర' లక్ష్యంగా అడుగులు.. ఆలమూరులో ఎంపీడీఓ ఎ రాజు ఆధ్వర్యంలో 'స్వచ్ఛ దివస్' కార్యక్రమం



**ఆలమూరు, ఫిబ్రవరి 21(అఖండ భూమి న్యూస్):**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర" ప్రణాళికలో భాగంగా, ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే "స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమం శనివారం ఆలమూరు మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఎంపీడీఓ ఏ. రాజు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆలమూరు తహసీల్దార్ కె జె ప్రకాష్ బాబూ అధికారులు మరియు సిబ్బంది ఈ పరిశుభ్రత కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఏ. రాజు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారాన్ని 'స్వచ్ఛ దివస్'గా ప్రకటించిందని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద తడి, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్తను రోడ్ల పైన, డ్రైనేజీలలో వేయకూడదు. ఊరు బయట కేటాయించిన డంపింగ్ యార్డులనే వినియోగించాలి. పారిశుధ్య కార్మికుల పనితీరుకు ప్రజల సహకారం తోడైతేనే మన గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారుతాయని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు అందరూ కలిసి రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని ఘనంగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛాంధ్ర సాధన కోసం ప్రతి ఒక్కరూ సమయాన్ని వెచ్చించి, శ్రమదానం చేయాలని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆనందకరమైన ఆంధ్రప్రదేశ్‌ను అందించడమే లక్ష్యమని, మన రాష్ట్రాన్ని లి'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర'లిగా తీర్చిదిద్దేందుకు ప్రతి నెలా ఈ సంకల్పాన్ని పునరుద్ఘాటించాలని ప్రతిజ్ఞ ముఖ్యాంశాలుగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు తహసీల్దార్ కె జె ప్రకాష్ బాబూ,మండల స్థాయి అధికారులు, వివిధ పంచాయతీల కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ తో పోల్చుకుంటే సహించేది లేదు- మందకృష్ణ మాదిగకు మాల మహానాడు హెచ్చరిక.



**ఆలమూరు, ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై మాదిగ దండోరా నాయకుడు మంద కృష్ణ మాదిగ అనుచిత వాక్యాలు చేస్తూ అంబేద్కర్ తో పోల్చుకుంటూ అవమానిస్తూ చేసిన వాక్యలు పట్ల అంబేద్కర్ కోనసీమ జిల్లా దళిత ఐక్య వేదిక పిలుపు మేరకు ఆలమూరు మండల మాలమహానాడు ఆధ్వర్యంలో శనివారం ఆలమూరు పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయంలో మంద కృష్ణ మాదిగ పై ఫిర్యాదు చేశారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినట్లు కోనసీమ జిల్లా దళిత ఐక్య వేదిక నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా దళిత ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ అంబేద్కర్ కాళ్ళు పట్టుకొని క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో మంద కృష్ణ మాదిగను అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అడుగు పెట్టనివ్వమని దళిత నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు గ్రామ సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, మాల మహానాడు జిల్లా కార్యదర్శి దడాల చంద్రరావు, మాల మహానాడు ఆలమూరు మండల అధ్యక్షుడు గుండపు గోపాలకృష్ణ, జల్లి వెంకట్రావు, నాతి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## జర్నలిస్టు గ్రంథాలయానికి పాత పుస్తకాలు ఇవ్వండి



**గుంతకల్లు ఫిబ్రవరి 21 ప్రతినిధి కసాపురం సురేష్ ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టు సంఘు కార్యాలయానికి ఇళ్లల్లో చదవకుండా మూలన ఉంచేసిన పాత పుస్తకాలను వితరణగా ఇవ్వాలని ఆ సంఘు నియోజవర్గ అధ్యక్షుడు జీఎం రఫీ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఏపీయూడబ్ల్యూజే కార్యాలయంలో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం రఫీ మాట్లాడుతూ అనర్గళ భావ వ్యక్తీకరణ అవకాశాన్ని ఇచ్చేది మాతృ భాష అని పేర్కొన్నారు . భావ దారిద్ర్యన్ని పోగొట్టేది మాతృభాష అన్నారు . తల్లిదండ్రుల వద్ద, బాల్యంలో మొదటగా నేర్చుకునే భాషలన్నీ మాతృభాషలేనన్నారు . ఏపీయూడబ్ల్యూజే లైబ్రరీకి ర్యాకులను వితరణగా ఇచ్చిన ఆర్యవైశ్య సంఘ నాయకుడు గుంతా రమేష్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు . జర్నలిస్టు గ్రంథాలయానికి పట్టణ ప్రజలు తమ వద్ద ఉన్న వినియోగంలో ...

## అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చెయ్యాలి




**గుంతకల్లు ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** అక్రమ అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి విద్యను అంగడి సరుకుల లాగ అమ్ముతున్న భాష్యం విద్యాసంస్థలు AISF,NSUI విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలో ఉన్నటువంటి భాష్యం విద్యాసంస్థల దగ్గర ధర్నాలి గుంతకల్లు పట్టణంలోని భాష్యం విద్యాసంస్థల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు అక్షయ్ యాదవ్ మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలో కార్పొరేట్ శక్తులు విచ్చలవిడిగా అక్రమంగా ఉండొచ్చుగా అడ్మిషన్లు చేసుకుంటూ అదేవిధంగా కోర్సుల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తున్న చైతన్య నారాయణ భాష్యం లాంటి కార్పొరేట్ విద్యాస...

## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు.

వెలుగొండలో వేగవంతమైన పనుల పర్యవేక్షణ.



**యర్రగొండపాలెం,ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 25వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్ట్ సొరంగాలు, ఫీడర్ కెనాల్ పనుల పరిశీలనకు విచ్చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను మరింత వేగవంతం చేశారు.ఈ క్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు,మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు,ఆర్డీఓ శ్రీనివాస రెడ్డి కలిసి హెలిప్యాడ్ మరియు సభాస్థలం పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ప్రతి ఏర్పాటును సమగ్రంగా పరిశీలిస్తూ,ఎటువంటి లోపాలు లేకుండా ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావాలనే దృఢ సంకల్పంతో అధికారులు మరియు పార్టీ నాయకులతో సమన్వయం చేశారు.

## ప్రతి గ్రామపంచాయతీ సొంత ఆదాయ అభివృద్ధి లక్ష్యాలను పెంపొందించుకోవాలి



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, ఫిబ్రవరి 21, అఖండ భూమి న్యూస్ )** మండల పరిధిలోని ప్రతి గ్రామపంచాయతీ తన సొంత ఆదాయంలో పెంపొందించుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో స్వర్ణ పంచాయతీ పోర్టల్ అనుసంధానం పంచాయతీ కార్యదర్శులకు ,డిజిటల్ అసిస్టెంట్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి పన్ను, పన్ను యేతర ఆదాయాలు అయినా కులాయి ఫీజు, చేపల చెరువులు వేలంపాటలు, లైసెన్స్ ఫీజులు, ఆశీలు పాటలు వంటి తదితర ఆదాయ వనరులు ఎప్పటికప్పుడు పరిశీలించి వాటిని లక్ష్యాలకు అనుగుణంగా పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా పన్ను వసూళ్లను త్వరితగతిన నూటికి నూరు శాతం సాధించే విధంగా సిబ్బంది ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో పనిచేయాలని ఆయన సూచించారు. సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో కేజీవి శ్రీనివాసన్, అబ్దుల్ రెహ్మాన్ ,ఆయా పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు భారీ ఏర్పాట్లు

-ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం



**కిర్లంపూడి, ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారిలో ఉన్న అనిల్ పార్కింగ్ టైల్స్ వద్ద అధినేత సేనాపతి కన్నబాబు, విజయ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సందర్భంగా సేనాపతి కన్నబాబు మాట్లాడుతూ కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిన సత్తెమ్మ తల్లి అమ్మవారిని నిత్యం పూజించడం ఆనాయితీగా వస్తుందన్నారు.దీనిలో భాగంగా వేప చెట్టు వద్ద ఉన్న అమ్మవారికి ఆలయాన్ని నిర్మించడమేకాకుండా ఆదివారం 11:54 నిమిషాలకు సత్తమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.శ్రీ సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని అనిల్ పార్కింగ్ టైల్స్ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివచ్చి శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఈ సందర్భంగా సేనాపతి కన్నబాబు భక్తులను కోరారు.


## హైకోర్టు వారి ఉత్తరువుల మేరకు కంప్యూటర్ నైపుణ్యాల పెంపుదల,





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్) :** ఈ-కోర్టుల ప్రాజెక్ట్ యొక్క అవగాహన, కోర్టు గది మరియు కోర్టు సముదాయం యొక్క మౌలిక సదుపాయాలు, కోర్టులలో రోజువారీ దరఖాస్తులతో పనిచేయడం, సైబర్‌స్పేస్‌లో పనిచేయడం, నెట్‌వర్కింగ్ మరియు డేటా భద్రత యొక్క ప్రాథమికాలు, కేసు సమాచార వ్యవస్థ, వీడియో కాన్ఫరెన్సింగ్ మరియు హైబ్రిడ్ హియరింగ్, సివిల్ మరియు క్రిమినల్ కేసుల వివరాలు, చట్టపరమైన వారసులు, సాక్షుల సమాచారం మరియు వీడియో కాన్ఫరెన్సింగ్ మొదలైన అంశాలపై న్యాయ అధికారులకు ఈ-కోర్టుల శిక్షణ. గౌరవనీయులైన శ్రీ జి. కబర్ధి , ప్రధాన జిల్లా న్యాయమూర్తి, కర్నూలు, పర్యవేక్షణలో, గౌరవనీయులైన శ్రీ జి. భూపాల్ రెడ్డి, ఉబుంటు-కమ్-సిఐఎస్ మాస్టర్ ట్రైనర్ ఢ వాణిజ్య వివాద కేసుల ప్రత్యేక న్యాయమూర్తి, విజయవాడ మరియు ఉబుంటు మాస్టర్ ట్రైనర్ శ్రీ పి. దివాకర్, అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కర్నూలు ఢ ఉబుంటు మాస్టర్ ట్రైనర్ కుమారి ఎస్.ప్రతిమ, సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) బనగానపల్లి, ఈ శిక్షణ కార్యక్రమానికి కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించి అదనపు జిల్లా జడ్జిలు, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు పాల్గొన్నారు.

# ఎడాపెడా రైటాఫ్‌లు






పదేండ్లలో రూ.12.3 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ చేసిన బ్యాంకులు

ఒక్క ఏడాదిలోనే రూ.2.4 లక్షల కోట్ల లోన్లు తొలగింపు

అగ్రస్థానంలో నిలిచిన సర్కారీ బ్యాంక్ ఎస్బీఐ

పార్లమెంట్‌లో వెల్లడించిన కేంద్రం

మొండి బకాయిల ఊబిలో భారతీయ బ్యాంకింగ్ రంగం కూలబడింది.

గడిచిన పదేండ్లలో ఆయా బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాల విలువ రూ.12 లక్షల కోట్లపైనే మరి. పార్లమెంట్ సాక్షిగా నరేంద్ర మోదీ సర్కారు చేసిన ఈ ప్రకటన.. దేశంలో బ్యాంకుల అవస్థలకు అద్దం పడుతున్నదిప్పుడు.

భారతీయ బ్యాంకింగ్ రంగం మెడకు నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ లేదా మొండి బకాయిలు) గుదిబండలా తయారయ్యాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత ప్రధానమైన వాణిజ్య బ్యాంకులు గత పదేండ్లలో వదిలించుకున్న ఎన్‌పీఏల తీరే ఇందుకు నిదర్శనం. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు కొలువుదీరిన దగ్గర్నుంచి ఏకంగా రూ.12 లక్షల కోట్లకుపైగా లోన్లను బ్యాంకర్లు రైటాఫ్ చేశారు. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు దేశీయ కమర్షియల్ బ్యాంకులు రూ.12.3 లక్షల కోట్ల రుణాలను ఖాతా పుస్తకాల నుంచి తొలగించినట్టు తాజాగా పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

### రూ.6.5 లక్షల కోట్లు...

గడిచిన ఐదేండ్లలో బ్యాంకుల్లో జరిగిన రైటాఫ్‌ల్లో అత్యధికం ప్రభుత్వ బ్యాంకులు చేసినవే కావడం గమనార్హం. ఏకంగా రూ.6.5 లక్షల కోట్ల లోన్లను ఎన్‌పీఏలుగా నిర్ధారించి ఖాతా పుస్తకాల నుంచి తీసేశాయి. ఇక గత ఆర్థిక సంవత్సరం (2023-24) బ్యాంకు రుణాల్లో ఒక శాతం రైటాఫ్‌ల కిందికే పోయాయి. ఈ నేపథ్యంలోనే కొత్త రుణాల్లో ప్రభుత్వ బ్యాంకుల వాటా 51 శాతానికి పడిపోయింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది 54 శాతంగా ఉన్నది. మరోవైపు ఈ ఏడాది సెప్టెంబర్ ఆఖరునాటికి ప్రభుత్వ బ్యాంకుల మొత్తం రుణాల్లో స్థూల నిరర్థక ఆస్తులు 3.01 శాతానికి పెరిగాయి. ప్రైవేట్ బ్యాంకుల్లో ఇవి 1.86 శాతమే.

### ఎస్బీఐ టాప్...

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ).. లోన్ రైటాఫ్‌ల్లో టాప్‌లో ఉన్నది. గత పదేండ్లలో ఎస్బీఐ తమ ఖాతా పుస్తకాల నుంచి తీసేసిన రుణాల విలువ రూ.2 లక్షల కోట్లుగా ఉన్నది. ఆ తర్వాత పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) రూ.94,702 కోట్లతో కొనసాగుతున్నది. కాగా, లోన్ రైటాఫ్ అంటే రుణాలను తీసుకున్నవారిని పూర్తిగా వదిలేయడం కాదని, వారి నుంచి రుణ బకాయిలను వసూలు చేస్తామని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి చెప్తున్నారు. రికవరీ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని అంటున్నారు. అయితే ఇచ్చిన రుణం, దానిపై వడ్డీ మొత్తాల్లో ఎంతో కొంతే చివరకు తిరిగొస్తుందని, కొన్ని కేసుల్లో బ్యాంకులు పెద్ద ఎత్తున నష్టపోయిన సందర్భాలూ ఉంటున్నాయని బ్యాంకింగ్ ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి. కోర్టులు, డెట్ రికవరీ ట్రైబ్యునళ్లు, సెటిల్మెంట్లు ఇలా అనేక ఖర్చుల్ని బ్యాంకులు భరించాల్సి వస్తున్నదని కూడా గుర్తుచేస్తున్నారు.

### ఇదీ సంగతి..

సామాన్యులు, సగటు వేతన జీవులు, చిరు వ్యాపారులు రుణాల కోసం వెళ్తే లక్ష ప్రశ్నలతో, సవాలక్ష విచారణలు, పరిశీలనలు చేస్తున్న బ్యాంకులు.. కార్పొరేట్లకు మాత్రం రెడ్ కార్పెట్ పరుస్తున్నాయి. అడిగిందే ఆలస్యం కోట్ల రూపాయల్లో లోన్లను మంజూరు చేస్తున్నారు. ప్రభుత్వాలు సైతం ఇందుకు వంత పాడుతున్నాయి. చివరకు తీర్చలేమని వారు చేతులెత్తేస్తే.. దివాలా ముసుగులో బ్యాంకర్లూ ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతున్నది. అవును.. బ్యాంకులు రైటాఫ్ పేరిట ఖాతా పుస్తకాలను క్లీన్ చేసుకుంటున్న రుణాల్లో బడా వ్యాపార, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లు పొందిన రుణాలే ఎక్కువ మరి. నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ, విజయ్ మాల్యా తదితర కేసులే ఇందుకు ఉదాహరణ. బ్యాంకులను మోసం చేసి వేల కోట్ల రూపాయల రుణాలను తీసుకుని వీరంతా దేశం విడిచి పారిపోయిన సంగతి విదితమే. ఈ కేసులను సీబీఐ, ఈడీలు విచారిస్తుండగా.. విదేశీ కోర్టుల్లో న్యాయం కోసం పోరాడాల్సిన దుస్థితి నెలకొన్నది. 2018-19లో గరిష్ఠంగా రూ.2.4 లక్షల కోట్ల రుణాల రైటాఫ్. 2023-24లో 1.7 లక్షల కోట్లు. కొత్తగా రుణాలనిచ్చేందుకు వెనుకాడుతున్న ప్రభుత్వ బ్యాంకులు. ఈ సెప్టెంబర్ 30నాటికి పీఎస్‌బీల జీఎన్‌పీఏ రూ.3,16,331 కోట్లు. ప్రైవేట్ బ్యాంకుల్లో 1,34,339 కోట్లే. ఈ ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య ప్రభుత్వ బ్యాంకుల లోన్ రైటాఫ్ రూ.42,000 కోట్లు.

## పట్టణాభివృద్ధి. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ లేదు : ప్రత్తిపాటి

పట్టణాభివృద్ధి... ప్రధాన సమస్యలపై మున్సిపల్ అధికారులతో ప్రత్తిపాటి సమీక్ష.

మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్ని త్వరితగతిన పూర్తి చేయండి : ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్);** పట్టణంలోని పలు అభివృద్ధి పనులతో పాటు.. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శనివారం మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, కూటమి నాయకులతో కలిసి మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో జరిగిన సమీక్ష సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని విభాగాల ప్రధానాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణవ్యాప్తంగా ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చూడాలని, వేసవి ప్రారంభమయ్యే నాటికి ప్రజలు ఎదుర్కొనే నీటి సమస్యకు అధికారులు ముగింపు పలకాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. అదే విధంగా టిడ్కో గృహాల్లో ఒక్కటి కూడా ఖాళీగా ఉండటానికి వీల్లేదని, ఇళ్ల లబ్ధిదారులు ఎక్కువ అద్దెలు వసూలు చేయకుండా, సరైన వ్యక్తులను గుర్తించి, వారికి మాత్రమే అద్దెకు ఇచ్చేలా అధికారులు చూడాలన్నారు. మార్చినాటికి టిడ్కో గృహ సముదాయంలోని అన్ని పనులు పూర్తికావాలని, పూర్తి ఆక్యుపెన్సీతో ఇళ్లన్నీ కళకళలాడాలని, ఉగాది నాటికి టిడ్కో ఇళ్ల ప్రాంగణంలో సమస్య అనేది లేకుండా చూడాలని ప్రత్తిపాటి ఆదేశించారు. పట్టణంలోని అన్ని వీధుల్లో పారిశుధ్య సిబ్బంది చెత్త తొలగించాలని, ఎక్కడా ప్రజల నుంచి ఫిర్యాదులు రావడానికి వీల్లేదన్నారు. సీసీరోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణాన్ని మున్సిపల్ యంత్రాంగం ప్రాధాన్యతాక్రమంలో పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలున్నప్పటికీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తోందని, ఉన్నతంతలో నిధులు సర్దుబాటు చేస్తోందన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పట్టణాభివృద్ధిలో రాజీ లేకుండా వ్యవహరిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ అంశాన్ని మున్సిపల్ సిబ్బంది గమనిస్తూ, ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యల తీవ్రతను బట్టి.. వాటిని త్వరగా పరష్కరించాలని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఖాళీ స్థలాలపై ప్రభుత్వం విధించే పన్నును సగానికి తగ్గిస్తూ తాజాగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పట్టణంలోని ఖాళీ స్థలాల యజమానులతో మాట్లాడి, వారినుంచి క్రమం తప్పకుండా పన్నులు రాబట్టాలని, అలానే ఖాళీ స్థలాల్లో వర్షపునీరు చేరకుండా, వ్యర్థాలు వేయకుండా పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. సమీక్ష సమావేశంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, జాలాది సుబ్బారావు, నసీమా, మున్సిపల్ డిఈ అబ్దుల్ రహీమ్, వివిధ శాఖల మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ 'జీరో-వ్యర్థాల జీవనశైలిని అలవర్చుకోవాలి

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజల భాగస్వామ్యం చాలా కీలకం

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




**కర్నూలు, ఫిబ్రవరి 21 (అఖండ భూమి న్యూస్) :** ప్రతి ఒక్కరూ 'జీరో-వ్యర్థాల జీవనశైలిని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో "జీరో లిట్టర్ గవర్నెన్స్" అనే థీమ్ తో నిర్వహించిన స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు. తొలుత కలెక్టరేట్ నుండి అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించిన అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా "జీరో లిట్టర్ గవర్నెన్స్" అనే థీమ్ తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన వాతావరణం సాధ్యమని, ప్రతి ఒక్కరూ 'జీరో-వేస్ట్' జీవనశైలిని అలవర్చుకోవాలని కలెక్టర్ కోరారు. వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించాలని, రీ సైక్లింగ్, తిరిగి ఉపయోగించడం లాంటి పద్ధతుల ద్వారా పర్యావరణ ప్రయోజనం కలుగుతుందన్నారు.ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి చెత్త మరియు పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించి తమ వంతు సహకారం అందించాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడొద్దని, పర్యావరణ హిత వస్తువులనే వాడాలన్నారు. డ్రైనేజీలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, అదే విధంగా డీ-సిల్టేషన్ పనులు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. ఈ సారి సుమారు 40 నుండి 45 లక్షల మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఉన్న పాత చెత్తను (శ్రీవస్త్రుఎఎ ఖుర్వ) తొలగించడంతో పాటు, కొత్తగా చేరే ఘన మరియు ద్రవ వ్యర్థాలను శుద్ధి చేయడానికి వివిధ దశల్లో టెండర్ల ప్రక్రియలు జరుగుతున్నాయన్నారు. అక్కడే ఉన్న పారిశుధ్య కార్మికులతో కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ఖచ్చితంగా గ్లౌస్ లు, మాస్క్ లు ధరించాలని కలెక్టర్ సూచించారు... పనిముట్లు ఇస్తున్నారా? లేదా ? సరైన సమయానికి జీతం వస్తుందా? లేదా? అని కలెక్టర్ పారిశుధ్య కార్మికులను ఆరా తీశారు. పారిశుధ్య కార్మికులు పోషకాహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని కలెక్టర్ పారిశుధ్య కార్మికులకు సూచించారు.. కార్యక్రమంలో డిపిఓ భాస్కర్, కలెక్టరేట్ ఏఓ శివరాముడు, తదితరులు పాల్గొన్నారు..